అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :05 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 07 - సెప్టెంబర్- 2025

## ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం

- ఈ నెల చివరిలో అమెరికాలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలు
- ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా భారత ప్రధాని మోదీ హాజరు కావడం లేదని సమాచారం!



ఢిల్లి : అమెరికాలో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశాలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కావడం లేదని సమాచారం. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ద్వారా తెలుస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటుందని అమెరికా భారత్?పై అదనపు సుంకాలు విధించిన వేళ ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో భారత్ ఈ? కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. యూఎన్? జనరల్? అసెంబ్లీ 80వ సెషన్? సెప్టెంబర్? 9న ప్రారంభంకానుంది. ఇవి సెప్టెంబర్? 23 నుంచి 29 వరకు కొనసాగనున్నాయి. మిగతా..2లో

## భారత్-చైనా దోస్తీపై పుతిన్ కీలక వ్యాఖ్యలు..



- 'డ్రాగన్-ఏనుగు డ్యాన్స్' ప్రపంచానికి మంచిదన్న జిన్‌పింగ్
- కూటమిలో రష్యా కూడా భాగస్వామి అన్న పుతిన్
- అమెరికా జాతీయ చిహ్నామైన రెండు తలల గద్దపై సెటైర్లు

ఢిల్లి : అంతర్జాతీయ రాజకీయ వేదికపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తనదైన శైలిలో అమెరికాకు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. భారత్-చైనా మధ్య బలపడుతున్న స్నేహాన్ని ప్రస్తావిస్తూ, ఈ కూటమిలో రష్యా కూడా భాగస్వామి అని స్పష్టం చేశారు. మిగతా..2లో

## జీఎస్టీ 2.0పై బీజేపీ స్పెషల్ ప్రచారం
## అన్ని రాష్ట్రాలకు నిర్మల థ్యాంక్యూ లెటర్

- జీఎస్టీలో కీలక సంస్కరణలపై ప్రచారం
- సెప్టెంబరు 22 నుంచి కొత్త పన్ను రేట్లు అమల్లోకి రానుండగా,
- 'జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం




ఢిల్లి : వస్తు సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కీలక మార్పులు చేసిన కేంద్రప్రభుత్వం, ఇప్పుడు కొత్త సంస్కరణల గురించి వ్యాపారులు సహా ప్రజలకు తెలియజేయడానికి దేశవ్యాప్తంగా ప్రచారం కార్యక్రమాన్ని ప్లాన్ చేసింది. సెప్టెంబరు 22 నుంచి కొత్త పన్ను రేట్లు అమల్లోకి రానుండగా, దేశంలోని ప్రతి జిల్లాలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన ప్రతినిధి అనిల్ బలూని తెలిపారు. "జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. జీఎస్టీ సంస్కరణల గురించి సామాన్య ప్రజలకు తెలియజేయాలని మేం రాష్ట్రాలు, జిల్లాల్లోని మా యూనిట్లను కోరాం" అని పార్టీ ప్రధాన ప్రతినిధి అనిల్ బలూని

## కమీషన్ల దురాశతోనే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ చేపట్టారు




- పదేళ్లలో కల్వకుంట్ల కుటుంబం భారీ అవినీతికి పాల్పడిందన్న పొంగులేటి
- కమీషన్లు రావనే డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టలేదని ఆరోపణ
- రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని మండిపాటు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే భారీగా కమీషన్లు వస్తాయన్న దురాలోచనతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ప్రాజెక్టును చేపట్టారని, అదే పేదలకు ఇళ్లు కట్టిస్తే కమీషన్లు రావన్న

## హుస్సేన్‌సాగర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి
# 'గణపతి బప్పా మోరియా'

- హుస్సేన్‌సాగర్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి
- నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన
- అన్ని విభాగాల సిబ్బందిని అభినందించిన సీఎం
- క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనాల పరిశీలన



మిగతాది 2లో

హైదరాబాద్ : హుస్సేన్‌సాగర్ వద్ద భక్తుల కోలాహలం మధ్య గణేష్ నిమజ్జన వేడుకలు వైభవంగా జరుగుతుంటే అకస్మాత్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి షెడ్యూల్ లేకుండా ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యమంత్రిని చూడగానే అక్కడున్న భక్తులు ఆశ్చర్యపోతూ అభివాదం చేశారు.

## హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనాలు




- దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం భక్తజనుల సందడి మధ్య ఘనంగా ముగిసింది.
- శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఈసారి గణనాథుడు భక్తుల నీరాజనాలందుకున్నాడు.

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో గణేశ్? నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం భక్తజనుల సందడి మధ్య ఘనంగా ముగిసింది.

## 13న మరో అల్పపీడనం!

- నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు
- అల్పపీడనం ప్రభావంతో ఈ నెలాఖరు వరకు విస్తారంగా వర్షాలు
- రాబోయే 4 రోజులు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు



అమరావతి : బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, మిగతా..2లో

## రేపు చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

- చంద్రగ్రహణం కారణంగా తిరుమల ఆలయం మూసివేత
- భక్తులకు 15 గంటల పాటు నిలిచిపోనున్న దర్శనం
- ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు తాత్కాలికంగా రద్దు
- ఎల్లుండి ఉదయం నుంచి యథావిధిగా దర్శనాలు
- ప్రయాణ ప్రణాళికలు మార్చుకోవాలని భక్తులకు టీటీడీ సూచన





తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేసింది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న (రేపు) శ్రీవారి ఆలయ ద్వారాలను దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా, భక్తులకు దాదాపు 15 గంటల పాటు స్వామివారి దర్శన భాగ్యం ఉండదని స్పష్టం చేసింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, మిగతా..2లో

## స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు




- యువతలోని సృజనను షార్ట్ ఫిల్మ్‌లు వెలికి తీస్తున్నాయన్న నిమ్మల
- లఘు చిత్రాలు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తున్నాయని వ్యాఖ్య
- షార్ట్ ఫిల్మ్‌లు కొత్త టాలెంట్‌కు మంచి అవకాశమన్న మంత్రి

అమరావతి : చేతిలో స్మార్ట్‌ఫోన్ వచ్చిన తర్వాత షార్ట్ ఫిల్మ్‌లకు విపరీతమైన ఆదరణ పెరిగిందని, అవి నేటి యువతలోని సృజనాత్మకతను వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మిగతా..2లో

## ఎర్రకోటలో భారీ దొంగతనం
## రూ.కోటి విలువైన బంగారు కలశాలు మాయం!
## ఎర్రకోటలో బంగారు కలశాలు చోరీ

- ఎవరూ లేని సమయంలో దొంగతనం
- ఇటీవల జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువైన రెండు కలశాలు చోరీ అయినట్లు అధికారులు చెప్పారు.
- సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది.



మిగతాది 2లో

ఢిల్లి : ఢిల్లీ ఎర్రకోటలో భారీ దొంగతనం జరగడం కలకలం రేపింది. ఇటీవల జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో రూ.కోటి విలువైన రెండు కలశాలు చోరీ అయినట్లు అధికారులు చెప్పారు. పూజ కోసం తీసుకొచ్చిన కలశాలు కనిపించడం లేదని వ్యాపారవేత్త ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సెప్టెంబర్ 3న ఉదయం ఎర్రకోటలో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం అనంతరం పూజ కోసం తీసుకువచ్చిన 760 గ్రాములు బంగారు కలశంతో పాటు, వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలతో పొదిగిన 115 గ్రాముల మరో చిన్న బంగారు కలశం కనిపించలేదని వ్యాపారవేత్త సుధీర్ కుమార్ జైన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూజా కార్యక్రమానికి ప్రముఖులు హాజరవ్వడంతో తాము పక్కకు వెళ్లామని

## తనను 'ఫ్రెండ్' అంటూ ట్రంప్ పేర్కొనడంపై మోదీ స్పందన

- ట్రంప్ వ్యాఖ్యలకు ప్రధాని మోదీ రిప్లయ్
- మోదీ తనకు మంచి స్నేహితుడని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ స్నేహభావానికి మేం కట్టుబడి ఉన్నామన్న ప్రధాని మోదీ



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం స్పందించారు. ట్రంప్ స్నేహపూర్వక భావనలను తాను పూర్తిగా గౌరవిస్తానని, వాటికి కట్టుబడి ఉంటానని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల భారత్-అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల అధినేతల మధ్య ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. "అధ్యక్షుడు ట్రంప్ మా సంబంధాలపై చేసిన సానుకూల వ్యాఖ్యలను, ఆయన స్నేహభావనను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వాటికి మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం. భారత్, అమెరికా మధ్య ఎంతో సానుకూలమైన, భవిష్యత్ ప్రణాళికలతో కూడిన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అంతకుముందు శుక్రవారం డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తనకు ఎప్పటికీ స్నేహితుడేనని, ఇరు దేశాల మధ్య చాలా ప్రత్యేకమైన బంధం ఉందని అన్నారు. అయితే, అదే సమయంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. "మోదీ గొప్ప ప్రధానమంత్రి. మేం ఎప్పుడూ స్నేహితులమే. కానీ, ప్రస్తుత తరుణంలో ఆయన చేస్తున్న పని నాకు నచ్చడం లేదు. అయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా మధ్య అప్పుడప్పుడు కొన్ని సమస్యలు వస్తుంటాయి" మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

# హైదరాబాద్‌లో గణేశ నిమజ్జనాలు

పది రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న లంబోదరుడు గంగమ్మ ఒడికి చేరుకునున్నాడు. శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఈసారి గణనాథుడు భక్తుల నీరాజనాలందుకున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి చివరిసారిగా కలశపూజ నిర్వహించారు. వేకువజామున 69 అడుగుల ఎత్తు, 50 టన్నులున్న గణనాథుడిని ప్రత్యేక వాహనంపై చేర్చారు. పూజల అనంతరం సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య సంప్రదాయ మేళతాళాలతో ఖైరతాబాద్ గణేశుడి శోభాయాత్ర గంగమ్మ దిశగా సాగింది. భక్తులు గణనాథుడిపైకి పూలు చల్లుతూ, డోలు వాయిస్తూ శోభాయాత్రలో పాల్గొన్నారు. భారీ వినాయకుడిని చూసేందుకు జనం తాండోపతండాలుగా తరలివచ్చారు. దారి పొడవునా నీరాజనాలు పలికారు. శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి సెన్సేషన్ థియేటర్, టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ పక్కనుంచి సచివాలయం మీదుగా సాగర తీరానికి చేరుకున్నాడు. ఖైరతాబాద్ గణేశ్ హుస్సేన్‌సాగర్ తీరానికి చేరగానే కోలహలం అంబరాన్నంటింది. వినాయక నామ స్మరణతో సాగర తీరం మారు మోగింది. గణేశ్ మహరాజ్‌కి జై అంటూ భక్తులు హోరెత్తించారు. హుస్సేన్‌సాగర్‌లో ఏర్పాటు చేసిన నాలుగో క్రేన్ వద్ద క్రేన్ వద్ద నిమజ్జనానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు. టస్కర్‌పై ఏర్పాటు చేసిన వెల్డింగ్‌ను తొలగించారు. భారీ క్రేన్ సాయంతో మహాగణపతిని గంగమ్మ ఒడికి చేర్చారు. వెళ్లిరా గణపయ్యా.. మళ్లీ రా గణపయ్యా అంటూ భక్తుల జయజయ ధ్వానాలు చేశారు. ట్యాంక్?బండ్? పరిసర ప్రాంతాల్లో గణేశ్? నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. ప్రత్యక్ష ప్రసారం మీకోసం.

# కమీషన్ల దురాశతోనే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ చేపట్టారు

కారణంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కల్వకుంట్ల కుటుంబం వారి పదేళ్ల పాలనలో భారీ అవినీతికి పాల్పడిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ఆ అప్పులకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెలా వడ్డీలు కడుతూనే, మరోవైపు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళుతోందని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిందని పొంగులేటి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 7 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, పాత కార్డులలో 17 లక్షల మంది పేర్లను చేర్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ సర్కారు ఏటా రెండు వేల ఇళ్లు కట్టినా పదేళ్లలో అర్హులందరికీ ఇళ్లు అందేవని, కానీ వారికి ఆ చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో మూడు విడతలుగా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్-చైనా దోస్తీపై పుతిన్ కీలక వ్యాఖ్యలు..

జంతువుల ప్రతీకలతో ఆయన చేసిన వ్యంగ్యాస్త్రాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. 2025 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించిన పుతిన్, భారత్-చైనా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "చైనాను డ్రాగన్‌తో, భారత్‌ను ఏనుగుతో పోలుస్తుంటారు. ఈ రెండూ కలిసి చేసే 'డ్రాగన్-ఏనుగు డ్యాన్స్' ప్రపంచానికి మంచిదని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అన్నారు. అయితే, మీడియా ఈ డ్యాన్స్‌కు రష్యా ప్రతీక అయిన 'ఎలుగుబంటి'ని కూడా జోడించింది" అని పుతిన్ పేర్కొన్నారు. రష్యాకు ప్రతీకగా ఎలుగుబంటి ఉన్నప్పటికీ, ఇది తూర్పు ప్రాంతం కాబట్టి ఇక్కడి అముర్ పులి (సైబీరియన్ టైగర్) అయితే మరింత బాగుండేదని ఆయన చమత్కరించారు. అనంతరం ఆయన అమెరికాను ఉద్దేశిస్తూ పరోక్షంగా చురకలు అంటించారు. అమెరికా జాతీయ చిహ్నమైన రెండు తలల గద్ద గురించి ప్రస్తావిస్తూ, "అది ఎప్పుడూ తూర్పు, పడమర వైపు చూస్తుంటుంది. కానీ, ప్రపంచంలో 'దక్షిణం' కూడా ఒకటి ఉందని దానికి గుర్తు చేయాలి" అని అన్నారు. భారత్, చైనా వంటి వర్ధమాన దేశాలను 'గ్లోబల్ సౌత్'గా వ్యవహరిస్తారు. ఈ దేశాల ప్రాధాన్యతను తక్కువగా అంచనా వేయవద్దని పుతిన్ ఈ వ్యాఖ్యల ద్వారా అమెరికాకు గట్టి సంకేతాలు పంపినట్లు అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా 50 శాతం వరకు సుంకాలు విధించిన నేపథ్యంలో, భారత్-చైనా మధ్య స్నేహ సంబంధాలు బలపడ్డాయి. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని మోదీ, జిన్‌పింగ్, పుతిన్‌లు ఎంతో ఉల్లాసంగా మాట్లాడుకోవడం ఈ మార్పులకు నిదర్శనంగా నిలిచింది. ఈ క్రమంలో పుతిన్ చేసిన తాజా వ్యాఖ్యలు మారుతున్న ప్రపంచ రాజకీయ సమీకరణాలకు అద్దం పడుతున్నాయి.

# రేపు చంద్రగ్రహణం... తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3:30 గంటల నుంచి, మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఆలయం మూసివేత కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయతీ. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆలయం మూసివేత సందర్భంగా అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సిఫార్సు లేఖలపై జారీచేసే దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మార్పుల దృష్ట్యా, తిరుమలకు యాత్ర పెట్టుకున్న భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వీలైతే, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవడం మంచిదని సూచించింది. గ్రహణం ముగిసిన తర్వాత, సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం నుంచి ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, దర్శనాలను యథావిధిగా పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

# స్మార్ట్‌ఫోన్లతో షార్ట్ ఫిల్మ్‌లకు కొత్త ఊపు: నిమ్మల రామానాయుడు

ఈరోజు పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు నిర్వహించిన నాలుగో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో యువత అద్భుతమైన ఆలోచనలతో ముందుకు వస్తోందన్నారు. కేవలం వినోదం పంచడమే కాకుండా, సమాజంలో బాధ్యతను గుర్తుచేసే ఎన్నో మంచి లఘు చిత్రాలు వస్తున్నాయని ప్రశంసించారు. షార్ట్ ఫిల్మ్‌లు కొత్త దర్శకులు, నటీనటులకు తమ ప్రతిభను ప్రపంచానికి చూపించడానికి ఒక మంచి వేదికగా మారాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పాలకొల్లు అందించిన సేవలను మంత్రి గుర్తు చేసుకున్నారు. దిగ్గజ దర్శకులు దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ మొదలుకొని ప్రముఖ నటులు అల్లు రామలింగయ్య, గీత రచయిత అనంత శ్రీరామ్, దర్శకుడు రేలంగి నరసింహారావు వంటి ఎందరో గొప్ప కళాకారులు ఈ గడ్డ నుంచే వచ్చారని ఆయన పేర్కొన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు.

# తనను 'ఫ్రెండ్' అంటూ ట్రంప్ పేర్కొనడంపై మోదీ స్పందన



అని ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్‌తో వాణిజ్య చర్చలు బాగానే సాగుతున్నాయని కూడా ఆయన తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ఇటీవల ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ద్వితీయ శ్రేణి టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఈ కొత్త జాబితా ప్రకారం, బ్రెజిల్ తర్వాత భారత ఎగుమతులపైనే అమెరికా అత్యధికంగా 50 శాతానికి పైగా సుంకాలు విధించింది. అమెరికా చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. ఈ పరిణామాల మధ్యే చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో ఆయన ఎంతో స్నేహపూర్వకంగా కనిపించారు. పరస్పరం కరచాలనం చేసుకుని, ఆలింగనం చేసుకున్న చిత్రాలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలతో మోదీ తన ఐక్యతను ప్రదర్శించారని విశ్లేషకులు భావిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం, "అమెరికా... భారత్‌ను చైనాకు కోల్పోయింది" అని ట్రంప్ విచారం వ్యక్తం చేశారు. అయితే, ఆ తర్వాత తన వ్యాఖ్యలను ఆయనే సరిదిద్దుకున్నారు. "భారత్ రష్యా నుంచి అంత పెద్ద మొత్తంలో చమురు కొనడం నన్ను నిరాశపరిచింది. ఈ విషయాన్ని వాళ్లకు తెలియజేశాను. అందుకే భారీగా 50 శాతం టారిఫ్ విధించాం. ప్రధాని మోదీతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి" అని మీడియాకు వివరణ ఇచ్చారు.

# జీఎస్టీ 2.0పై బీజేపీ స్పెషల్ ప్రచారం- అన్ని రాష్ట్రాలకు నిర్మల థ్యాంక్యూ లెటర్

## మొదటి పేజి తరువాయి



శనివారం తెలిపారు. ప్రతి జిల్లాలో జీఎస్టీ సంస్కరణల గురించి ప్రజలకు తెలియజేయడానికి 'చౌపల్స్' నిర్వహించాలని ప్లాన్ చేశామని చెప్పారు. అందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు.

### దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు

జీఎస్టీ సంస్కరణలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వివిధ కార్యక్రమాలను బీజేపీ నిర్వహించనుందని బలూని చెప్పారు. సీనియర్ కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శుల విలేకరుల సమావేశాలు ప్రతి రాష్ట్రంలో కూడా జరుగుతాయని తెలిపారు. ఈ విషయంలో పార్టీ త్వరలో మరిన్ని వివరాలను పంచుకుంటుందని వెల్లడించారు. ప్రణాళికలను ప్రకటిస్తుందని చెప్పారు.

### నిర్మలా సీతారామన్ లేఖ

మరోవైపు, జీఎస్టీ సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లేఖ రాశారు. పన్ను రేట్లను సవరించడంలో రాష్ట్రాలు భిన్న అభిప్రాయాలు తెలియజేశాయని, అయినప్పటికీ ఏకాభిప్రాయానికి రావడం గొప్పవిషయమని అన్నారు. సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. జీఎస్టీలో సంస్కరణలను అమలు చేయడంలో వారి మద్దతు, చురుకైన పాత్రకు కృతజ్ఞతలు తెలిపారు. "నిన్న, నేను ప్రతి ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఒక లేఖ రాశాను. మీరు తీవ్రమైన చర్చలు, వాదనలు జరపవచ్చు, కానీ చివరికి, కౌన్సిల్ సందర్భానికి తగ్గట్టుగా స్పందించి భారతదేశ ప్రజలందరికీ ఉపశమనం కలిగించారు. అందుకే లేఖ రాశాను" అని నిర్మల తెలిపారు. కేంద్రం చేసిన ప్రతిపాదనను చర్చించడానికి సెప్టెంబర్ 3 నుంచి రెండు రోజుల పాటు ప్యానెల్ సమావేశం కావాల్సి ఉంది. కానీ రోజంతా జరిగిన మారథాన్ సమావేశం తర్వాత మొదటి రోజే దానిని ఆమోదించింది. "కాబట్టి సభాముఖంగా చెప్పినట్లుగా, ఇది సామాన్యులకు నిస్సందేహంగా ప్రయోజనం చేకూర్చే ప్రతిపాదన. దీనికి వ్యతిరేకంగా నిలబడటంలో అర్థం లేదు. చివరికి అందరూ మంచి కారణం కోసం కలిసి వచ్చారు. నేను నిజంగా చాలా కృతజ్ఞురాలిని" అని నిర్మల అన్నారు. రాష్ట్రాలు ఎల్లప్పుడూ రేటు తగ్గింపుకు అనుకూలంగా ఉన్నాయని, పన్ను కోతల తర్వాత వారి ఆదాయ ప్రభావాలకు సంబంధించినది మాత్రమే వారి ఆందోళన అని తెలిపారు. "భారత ప్రజల దృష్ట్యా, దయచేసి, నేను వారికి విజ్ఞప్తి చేశాను. ఇది రాష్ట్రాలు మాత్రమే కాదు. తగ్గింపు వల్ల ప్రభావితమయ్యేది కేంద్రం కూడా. కానీ రేట్లు తగ్గిన తర్వాత, ప్రజలు కొనుగోలు చేయడానికి ముందుకు వస్తారు. అది (ఆదాయ ప్రభావం) చూసుకుంటారు కాబట్టి మేం దానిని భర్తీ చేస్తాము. ఆ విధంగా ఏకాభిప్రాయం కుదిరింది" అని ఆమె అన్నారు.

# ఐరాస సమావేశాలకు ప్రధాని మోదీ దూరం

## మొదటి పేజి తరువాయి



ఇందులో సర్వసభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు జరుగుతాయి. కాగా ఈ సమావేశాల్లో బ్రెజిల్? దేశాధినేత ప్రసంగంతో సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. జనరల్ అసెంబ్లీ 80వ సెషన్ ఉన్నత స్థాయి జనరల్ చర్చకు, వక్తల సవరించిన తాత్కాలిక జాబితాను శుక్రవారం విడుదల చేసింది. దాని ప్రకారం భారతదేశానికి ఒక 'మంత్రి' ప్రాతినిధ్యం వహిస్తారని ఉంది. దీంతో ప్రధాని మోదీ యూఎన్? సమావేశాలకు దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది జులైలో విడుదల చేసిన తాత్కాలిక వక్తల జాబితా ప్రకారం, మోదీ సెప్టెంబర్? 26న జనరల్? డిబేట్?లో ప్రసంగించాల్సి ఉంది. అయితే సెప్టెంబర్? 27న మోదీ స్థానంలో విదేశాంగ మంత్రి ఎస్? జైశంకర్? ప్రసంగించనున్నారని సమాచారం. ఇది తుది షెడ్యూల్? కానందున యూఎన్? సమావేశాల ప్రారంభానికి ముందు కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. కాగా ఈ సమావేశాల్లో చైనా, ఇజ్రాయెల్?,పాకిస్థాన్?, బంగ్లాదేశ్? దేశాధినేతలు సెప్టెంబర్? 26న ప్రసంగించనున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ఏటా సెప్టెంబర్?లో ఉన్నత స్థాయి సమావేశాలు ప్రారంభమౌతాయి. ఈ ఏడాది సెప్టెంబర్? 22న ఐక్యరాజ్యసమితి 80వ వార్షికోత్సవాన్ని స్మరించుకోవడం అనే సమావేశంతో ఈ సెషన్? ప్రారంభమౌతుంది. ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్వైపాక్షిక సమావేశం కోసం మోదీ అమెరికాకు వెళ్లారు. వాషింగ్టన్?లోని శ్వేతసౌధంలో డొనాల్డ్? ట్రంప్?తో మోదీ భేటీ అయ్యారు.

### ఎస్?సీఓ సదస్సులో ముగ్గురు దేశాధినేతలు

రష్యా నుంచి భారత్? అధికంగా చమురు దిగుమతి చేసుకుంటోందని ట్రంప్? భారత్?పై 50శాతం సుంకాలు విధించారు. దీంతో కొద్దికాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా షాంఘై శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్?తో మోదీ భేటీ అయ్యారు. ఎస్?సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్?పింగ్?, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్? పుతిన్?, ప్రధాని మోదీ పాల్గొన్నారు. దీనిపై ట్రంప్? స్పందించారు. తమ దేశంపై భారత్? అధిక సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఇదిలా ఉండగా రష్యా అధ్యక్షుడు అమెరికా విధిస్తున్న సుంకాల గురించి తాజాగా ప్రస్తావించారు. భారత్?, చైనా వంటి దేశాలపై సుంకాల పేరుతో చర్యలు తీసుకోవడం కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులను అణగదొక్కడానికి, ట్రంప్? సర్కార్ ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. చైనాలో జరిగిన సైనిక కవాతులో పాల్గొన్న పుతిన్? అనంతరం మీడియాతో మాట్లాడారు.

# హుస్సేన్‌సాగర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి 'గణపతి బప్పా మోరియా'

## మొదటి పేజి తరువాయి

గణేశ్? నిమజ్జనాలను సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదిక పైనుంచి ప్రజలకు అభివాదం చేసిన సీఎం భక్తులతో కలిసి 'గణపతి బప్పా మోరియా' అని నినాదాలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జనం ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. నిమజ్జనం ఏర్పాట్ల గురించి సీఎంకు హైదరాబాద్? కలెక్టర్ హరిచందన దాసరి వివరించారు. విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని ఆయన అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. భక్తులు, సందర్శకులు ఇళ్లకు క్షేమంగా చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### హుస్సేన్‌సాగర్ వద్ద గణేశ్? నిమజ్జనాలను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి

సాదాసీదాగా ప్రత్యక్షమైన రేవంత్? రెడ్డి : ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు కొంత ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ట్యాంక్?బండ్? పరిసర ప్రాంతానికి సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్? రెడ్డి రావడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఫోటోలు దిగడానికి పోటీ పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా సాధారణంగా వచ్చి గణేశ్? నిమజ్జనాల తీరును ఎప్పుడూ పరిశీలించలేదని పలువురు చెబుతున్నారు. అనంతరం ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్?లోని తన నివాసానికి వెళ్లారు. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనం కొనసాగుతోంది. ట్యాంక్‌బండ్ మీదకు గణపతి విగ్రహాలు వేలాదిగా తరలివస్తున్నాయి. భక్తులతో హుస్సేన్‌సాగర్ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. జనసంద్రంగా ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతాలు మారాయి. ప్రధాన, చిన్నచిన్న చెరువుల్లోనూ గణేశ్ నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. మినీట్యాంక్ బండ్?గా పిలుచుకునే సరూర్‌నగర్ చెరువులోనూ వేలాది విగ్రహాల నిమజ్జనం అవుతున్నాయి. చెరువులతో పాటు బేబీపాండ్స్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. ఎంజే మార్కెట్? మీదుగా గణనాథులు : హైదరాబాద్‌లో ఎంజే మార్కెట్ మీదుగా ట్యాంక్‌బండ్ వరకు గణేశ్ శోభాయాత్రలు కొనసాగుతున్నాయి. దీంతో గణేశ్ విగ్రహాల వాహనాలు, భక్తులతో రోడ్లు కిటకిటలాడుతున్నాయి. పలు ప్రాంతాల నుంచి వస్తున్న గణనాథులను ఎంజే మార్కెట్ మీదుగా పోలీసులు తరలిస్తున్నారు. బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర పాతబస్తీలో ఎంజే మార్కెట్ వద్దకు చేరుకుంది. హైదరాబాద్‌లో గణపతుల నిమజ్జనం ప్రశాంతంగా



జరుగుతోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, సాయంత్రం వరకు బాలాపూర్ గణేశుడి నిమజ్జనం పూర్తవుతుందని వెల్లడించారు. రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 1.66 లక్షల గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారని, ఇప్పటి వరకు 80 వేల గణపతి విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యిందని ప్రకటించారు. ఇంకా 36 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తి కావాల్సి ఉందన్నారు. నిమజ్జనం కోసం ప్రత్యేక బలగాలు విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

# 13న మరో అల్పపీడనం!

## మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పెరిగింది. కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, గన్నవరం, బాపట్ల, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. రాబోయే బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తా, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని చెప్పింది. మరోవైపు మధ్యప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా రాజస్థాన్, గుజరాత్ వైపు కదులుతూ ఆదివారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఈదురుగాలులతో కూడిన వర్షం : అనకాపల్లిలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురిసింది. కొండకోపాక జాతీయ రహదారి వద్ద ఈదురు గాలులకు చెట్టు విరిగి పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అనకాపల్లి గ్రామీణ సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో వచ్చి చెట్టు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కోనసీమలోని పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు. సంతబొమ్మాళిలో 91.7 మిల్లీమీటర్ల వర్షం



: కోస్తా జిల్లాల్లో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. అయితే శ్రీకాకుళం జిల్లాలో మినహా ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 91.7, పలాసలో 79.7, టెక్కలిలో 59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. విశాఖలో భారీ వర్షం - రోడ్లన్నీ జలమయం : మరోవైపు బుధవారం విశాఖలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. గాజువాకలోని బస్టాప్ చుట్టూ వరద చేరడంతో విద్యార్థులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద ప్రవహించడంతో రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మరి కొద్దిరోజుల పాటు వరద : గోదావరిలో మరో కొద్దిరోజులపాటు తొమ్మిది నుంచి పది లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగనున్నట్లు జల వనరుల శాఖాధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు అల్పపీడనం ప్రభావంతో వరద కొనసాగే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద తగ్గుముఖం పట్టినా భద్రాచలం వద్ద తిరిగి పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# ఎర్రకోటలో భారీ దొంగతనం- రూ.కోటి విలువైన బంగారు కలశాలు మాయం!

## మొదటి పేజి తరువాయి



అంతలోనే ఈ దొంగతనం జరిగిందని పేర్కొన్నారు. దీంతో పోలీసులు ఘటనా స్థలంలోని సీసీ కెమెరాను పరిశీలించారు. ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి పూజా సామగ్రి ఉన్న గదిలోకి వెళ్లి రెండు కలశాలను సంచిలో వేసుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అనంతరం అతడు అక్కడి నుంచి బయటకు జారుకున్న దృశ్యాలు రికార్డయ్యాయి. దీంతో కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడిపై ఇప్పటికే పలు ఆలయాల్లో దొంగతనానికి యత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కలశాలను దొంగలిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసుల తెలిపిన ప్రకారం, వ్యాపారవేత్త సుధీర్ జైన్ రోజూ పూజ కోసం కలశం తీసుకువచ్చేవారు. గత మంగళవారం కూడా ఆయన కలశాన్ని తెచ్చారు. ఆ వేడుకలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా పాల్గొన్నారు. అయితే ఆగస్టు 15కు ముందు కూడా ఇక్కడ భద్రతా ఉల్లంఘన జరిగింది. అంతకుముందు ఆగస్టు 2న, అక్కడి భద్రతా సిబ్బంది డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. ఆ ఘటన తరువాత ఏడుగురు పోలీసులను సస్పెండ్ చేశారు. ఎర్రకోటలో స్వాతంత్ర్య వేడుకలకు ముందు తీవ్ర భద్రతా వైఫల్యం బయటపడింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఎర్రకోటలో స్పెషల్ డ్రిల్ నిర్వహించినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. అందులోభాగంగా కొందరు భద్రతాధికారులు సాధారణ వ్యక్తుల్లా డమ్మీ బాంబుతో ఎర్రకోటలోకి ప్రవేశించారు. అయితే, అక్కడ విధుల్లో ఉన్న అధికారులు ఆ డమ్మీ బాంబును గుర్తించడంలో విఫలమయ్యారు. దీంతో వారిని సస్పెండ్ చేశారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎర్రకోట వద్ద భద్రతను పూర్తిస్థాయిలో సమీక్షించి, కట్టుదిట్టం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో పనిచేసే ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. డ్రోన్లతో నిఘాను పటిష్ఠం చేశారు. సీనియర్ అధికారులు, స్వాట్ బృందాలతో రెండంచెల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ ఘటనతో ఢిల్లీ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌ను ముమ్మరం చేసి, భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# 40 టన్నుల యూరియా మూడు రోజుల్లో రానుంది రైతులు నానో యూరియా నానో డీఏపీని వాడాలి

ఏవో గోకుల కృష్ణ



**అక్షర విజేత మెంటాడ:** రైతులు అందరికీ ఎకరాకు అవసరమైన ఎరువు మాత్రమే అందేటట్లు రైతు భరోసా కేంద్రాలకు , పిఏసిఎస్ లకు ,ప్రైవేట్ ఔట్లెట్స్ ద్వారా ప్రభుత్వం ఇప్పటికే సరఫరా చేసింది. ఇంకా 40 టన్నుల వరకూ ఈ 3 రోజుల్లో వస్తున్నాయి. అధిక మొత్తంలో ఎరువులు వేసిన కొంత మంది రైతుల పొలాల్లో లద్దె పురుగు అప్పటికే ఆశించడం మొదలైంది. రైతులు ఈ విషయం కూడా గమనించ గలరని ఏవో కోరారు. మండలంలో డి ఏ పి కూడా పుష్కలంగా ఉంది. కాంప్లెక్స్ ఎరువులు , ఎస్ ఎస్ పి , నానో యూరియా , నానో డి ఎ పి కూడా ఉన్నాయి రైతులు ఉపయోగించుకోవాలని కోరుతున్నట్లు ఏవో గోకుల కృష్ణ తెలిపారు.

# వినాయకుని లడ్డూను కైవసం చేసుకున్న సరపు శ్రీనివాస్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పాత గంజి హనుమాన్ మందిర్ లో ఉన్న వినాయకుని లడ్డూను సరపు శ్రీనివాస్ వేలంపాటలో పాల్గొని 29 వేల ఒక్క రూపాయికి దక్కించుకున్నారు. వినాయకుని దగ్గర పది రోజులపాటు పూజలు అందుకున్న లడ్డూను దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని సరపు శ్రీనివాస్ అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, వినాయకుని అనుగ్రహం మా కుటుంబం పై ఉండాలని అన్నారు.

# పల్నాటి గంగాధర్ కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే చేయూత





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కోటగల్లి 25వ డివిజన్ సీనియర్ నాయకులు పల్నాటి గంగాధర్ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగాధర్ పార్టీకి, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసారు వారి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. గంగాధర్ కుటుంబం మొత్తం పార్టీకి సేవచేస్తూ వస్తుందన్నారు. గంగాధర్ తనయుడు బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గసభ్యులు పల్నాటి కార్తీక్ కూడా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని వారికీ వారి కుటుంబ సభ్యులకు పార్టీ నాయకత్వం, తాను ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు కిషోర్, నాయకులు గుండ సంతోష్, సతీష్, రవి, పవన్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూ ముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదన్నారు. భవిష్యత్తు తరాలను నిర్మించే వారే ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, రాజు, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, కళ్యాణి, షమీమా, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, మౌనిక, రేణుకలతోపాటు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఓ వ్యక్తి దారుణహత్య

కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఈ మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న వి.శ్రీనివాస్ కిరాణా దుకాణం ముందర ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తిని మెడకు బట్ట, సుతిలితో ఉరి బిగించి ఊపిరి ఆడకుండా చేసి చంపినట్లు పరిస్థితిని బట్టి తెలుస్తుందన్నారు. మృతునిపై బ్లాక్ కలర్ ఫుల్ షర్ట్, గ్రే కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని, మృతుని వద్ద ముస్లి%శీ% టోపీ ఉన్నదన్నారు. మృతుని వయసు సుమారు 50 నుండి 55 వరకు ఉంటుందని, మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా స్పష్టమవుతుందన్నారు. అతని దగ్గర ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదని, ఈ ఘటనపై వెనిశెట్టి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడిందన్నారు. ఈ గుర్తు తెలియని వ్యక్తి గురించి తెలిసినవారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు.

# జర్నలిస్టు డే సందర్భంగా జర్నలిస్టులను సన్మానించిన వాసవి క్లబ్ ఖమ్మం







**అక్షర విజేత ఖమ్మం:-** వాసవి వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు జర్నలిస్ట్ డే సందర్భంగా ..వాసవి క్లబ్ ఖమ్మం అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్రావు ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో రాఘవ మహాల్ రోడ్డు లోని గవర్నర్ కార్యాలయంలో జర్నలిస్టు డే సందర్భంగా ఈరోజు (15) మంది జర్నలిస్టుల కు వివిధ పత్రికలకు సంబంధించిన ఖమ్మం పట్టణంలోని ముఖ్యమైన సీనియర్ జర్నలిస్టుల అందరిని ఘనంగా సన్మానించడం జరిగింది వారికి శాలువా మెమొంటో స్వీట్ బాక్స్ అందించడం జరిగింది దానికి వారు స్పందించి వారి సేవలను గుర్తించి సన్మానం చేసినందుకు వాసవి క్లబ్ ఖమ్మం వారికి ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన ఇంటర్నేషనల్ అధ్యక్షులు వారికి మరియు గవర్నర్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ జర్నలిస్ట్ లు మాట్లాడుతూ పాత్రికేయులకు సన్మానం చేయడం ద్వారా విలువలతో కూడిన జర్నలిజం ను ప్రోత్సహించడం అవుతుందని దీని ద్వారా ఇంకా ఉత్సాహంగా రాబోయే కాలంలో సమాజానికి సేవ చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం ఉమ్మడి జిల్లా వాసవి క్లబ్స్ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మరియు క్యాబినెట్ కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి కోశాధికారి గుంటుపల్లి దివాకర్ గుప్తా మరియు ఖమ్మం వాసవి క్లబ్ సెక్రటరీ వేచ్చా కృష్ణమోహన్ కోశాధికారి పసుమర్తి శ్రీనివాసరావు . బచ్చు మురళీకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# శ్రీ కోదండ సీతారామాలయం గణేష్ ఉత్సవ కమిటీ శోభాయాత్ర







**అక్షర విజేత ఖమ్మం:-** 23 , 24 డివిజన్ పరిధిలో కొలువై ఉన్నటువంటి శ్రీ కోదండ సీతారామాలయం లో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆఖరి రోజు అనగా స్వామి వారి శోభాయాత్ర రోజు న నవరాత్రులు పూజలు అందుకున్న గణపతి స్వామి వారి 6 కేజీ ల లడ్డూ ను పబ్బతి వెంకటేశ్వర్లు , భూలక్ష్మి దంపతులు 7, 200 రూ ల కు అదేవిధంగా 22 కేజీ ల లడ్డూ ను పోలేపల్లి అనీల్ కుమార్ 25 ,116 రూ . సొంతం చేసుకోవడం జరిగింది . శ్రీ కోదండ సీతారామాలయం గణేష్ ఉత్సవ కమిటీ తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు . వారికీ ఆ గణపతి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కమిటీ వారు దీవించడం జరిగింది . జై బోలో గణేష్ మహారాజ్ కీ జై



# దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా ఖమ్మం టూ దేవరపల్లి జాతీయ రహదారి







రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి

ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల

**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ

బహిరంగ సభ ఏర్పాట్లపై నేడు సన్నాహక సమావేశం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన వేదిక పైనే, అసెంబ్లీలో తీర్మానం చేసి దాన్ని అమలు చేసుకునీ సంబరాలు చేసుకుంటూ ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ ఏర్పాట్లపై ఆదివారం కామారెడ్డి పట్టణంలో మరోమారు నాయకులతో కలిసి సన్నాహక సమావేశంనిర్వహించనున్నారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42శాతం బిసీలకు రిజర్వేషన్ అమలు చేయడానికి బిల్లు ఏగ్రీవంగా తీర్మానం చేసి శాసన సభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ కు పంపించిందన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశం ఉంది. కాగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లుపై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు ఆశలు నెరవేరుస్తూ ఎన్నికల్లో వారికి 42శాతం రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుందని, నాడు కులగనన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారని వారు పేర్కొన్నారు. వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం?" అంటూ మాట్లాడారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలను మిస్లీడ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటామని వారు అన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఘనంగా శ్రీ ఓం గణేష్ మండలి పూజలు

పూజలు చేసిన సీ పీ సాయి చైతన్య, పోలీసు అధికారులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్ లో శ్రీ ఓం గణేష్ మండలి వద్ద పూజా కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించారు. గత పది రోజులపాటు పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహానికి ప్రతిరోజూ పూజలు నిర్వహించారు. గణేష్ నిమజ్జనంలో భాగంగా శనివారం ఉదయం సీపీతో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొని గణేష్ విగ్రహానికి 11వ రోజు పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ పూజా కార్యక్రమంలో నిజామాబాద్ ఆదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శేఖర్ బాబు, తిరుపతి, సతీష్ స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు









## కార్పోరేషన్ లో కమిషనర్ తో కలెక్టర్ సమీక్ష

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని పలు శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ, హౌసింగ్ కార్యాలయాలను సందర్శించి, ఆ శాఖల పనితీరును సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలకు సంబంధించి రూపొందించిన నివేదికలు పరిశీలించారు. బాధిత రైతులకు ప్రభుత్వపరంగా సహాయం అందేలా పక్కాగా పంట నష్టం వివరాలు పొందుపర్చాలని సూచించారు. భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా సిరికొండ, ధర్పల్లి, భీమ్గల్, ఇందల్వాయి, వేల్పూర్, వర్ని మండలాలలో పలు పంట పొలాల్లో ఇసుక మేటలు వేసిందని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈజీఎస్ కూలీలచే ఈ ఇసుక మేటలు తొలగింపజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, ఇతర వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇసుక మేటలు వేసిన పంట భూముల వివరాలను ఉపాధి హామీ అధికారులకు అందిస్తే, వారు ఈజీఎస్ కూలీలచే ఇసుక మేటలు తొలగింపజేస్తారని, పరస్పర సమన్వయంతో రైతులకు ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. ఈజీఎస్ కాంపోనెంట్ కింద అన్ని జీపీల పరిధిలో విరివిరిగా పనులు గుర్తిస్తూ, వాటిని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓ సాయాగౌడ్ ను ఆదేశించారు. తద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. హౌసింగ్ శాఖను తనిఖీ చేసిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. మంజూరీ తెలుపబడిన లబ్దిదారులు అందరూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల వివిధ దశలను అనుసరిస్తూ లబ్దిదారులకు వెంటదివెంట బిల్లులు వారి ఖాతాలలో జమ అయ్యేలా చూడాలన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఈ.ఈ నివర్తి తదితరులు ఉన్నారు. అలాగే నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. కార్పోరేషన్ లోని వివిధ విభాగాల పనితీరు గురించి కమిషనర్ దిలీప్ కుమార్ తో సమీక్షించారు. నగర పాలక సంస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# ఖమ్మం జిల్లా వ్యాపార వర్గానికి హృదయపూర్వక విజ్ఞప్తి









## ఖమ్మం జిల్లా ఉద్యోగుల సంఘం ఒక విజయగాథ!

**అక్షర విజేత ఖమ్మం:** 1984 & 2006 సంవత్సరాలలో, ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంతో సమన్వయం చేసి, మార్కెట్ రేటుకు పట్టాదారుల నుండి భూమిని కొనుగోలు చేసి, 2453 మంది ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించాయి. ఈ విజయం ఉద్యోగులకు స్థిరమైన నివాస సౌకర్యం కల్పించడంలో సంఘాల నాయకత్వం యొక్క అచంచలమైన నిబద్ధతను చాటింది, ఉద్యోగ వర్గాల నుండి చిరస్థాయి విశ్వాసాన్ని సంపాదించింది. రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ కొత్త ఆశలతో కొత్త ఒరవడి! 2025లో, అదే స్ఫూర్తితో, ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘం నాయకత్వం మరోసారి తమ నిబద్ధతను నిరూపించేందుకు కృషి చేస్తోంది. రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టును ఉద్యోగులకు కేటాయించేందుకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులతో సంప్రదింపులు జరిపి, ఈ ప్రాజెక్టును ఉద్యోగులకు కేటాయించేందుకు ఆమోదం పొందారు. ఎనిమిది టవర్ల సముదాయం ఆధునిక సౌకర్యాలతో! తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరిశ్రీనివాసరావునాయకత్వంలో, ఈ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్, నాన్-గెజిటెడ్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, బ్యాంక్, ఎల్ఐసి, సింగరేణి, కేటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులందరికీ కేటాయించబడుతుంది.

**ఈ సముదాయంలో:**

క్లబ్ హౌస్

స్విమ్మింగ్ పూల్

వాకింగ్ ట్రాక్

ఓపెన్ ఎయిర్ థియేటర్

వంటి ఆధునిక సౌకర్యాలతో, కేవలం చదరపు అడుగు రూ.2500 కే లభిస్తుంది. గత 14 నెలలుగా టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ ద్వారా మెంబర్షిప్ డ్రైవ్ నడిచి గత నెల రోజుల నుండి ఎన్రోల్మెంట్ ప్రక్రియ మొదలై, 250 మంది ఉద్యోగులు నమోదు చేసుకున్నారు, ఉద్యోగ వర్గాల నుండి అనూహ్య స్పందన లభించింది.

**వ్యాపారులతో సౌహార్ద సంబంధాల కోసం విజ్ఞప్తి!**

ఈ ప్రాజెక్టు విజయవంతమైన స్పందనతో, కొందరు పెట్టుబడిదారులు దీనిపై ఆసక్తి చూపుతూ, చదరపు గజం రూ.3,500-4,000కి అమ్మకం చేసేందుకు టవర్లను కోరుతున్నారు. అయితే, ఈ ప్రాజెక్టు మధ్యతరగతి ఉద్యోగులకు స్థిరమైన నివాస సౌకర్యం కల్పించే లక్ష్యంతో రూపొందించబడింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల కోసం కేటాయించాలని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో, ఈ ప్రాజెక్టును ఉద్యోగులకు కేటాయించింది. మనవి ఖమ్మం జిల్లా వ్యాపార వర్గం ఈ రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టును ఉద్యోగుల కోసం వదిలివేయాలని, ఉద్యోగులు మరియు వ్యాపారుల మధ్య సౌహార్ద సంబంధాలు కొనసాగే విధంగా సానుకూలంగా సహకరించాలని కోరుతున్నాము. ఈ ప్రాజెక్టులో జోక్యం వల్ల ఉద్యోగులు మరియు వ్యాపారుల మధ్య అనవసరమైన గ్యాప్ ఏర్పడవచ్చు, కావున 20 వేల ఉద్యోగ కుటుంబాల ప్రయోజనాలను గౌరవిస్తూ, వ్యాపారులు ఇతర అవకాశాలను ఎంచుకోవాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఖమ్మం జిల్లా సకల ప్రభుత్వ ఉద్యోగుల,20 వేల కుటుంబాల తరపున.

# వినాయక నిమర్జనానికి మెడికవర్ హాస్పిటల్స్ అత్యవసర వైద్య సేవలు









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** వినాయక నిమర్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా తక్షణమే చికిత్స అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చాయి. ఈ సేవలలో నిపుణులైన వైద్యులు, నర్సులు, అంబులెన్స్‌లతో పాటు ఆర్బిఎస్, బిపి చెక్అప్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. అదనంగా, భక్తులకు తాగునీరు అందించేందుకు వాటర్ బాటిల్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మార్కెటింగ్ హెడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య భద్రత మా మొదటి ప్రాధాన్యం, నిమర్జనానికి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా మా వైద్య బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది, ఈ కార్యక్రమం ద్వారా భక్తులకు తక్షణ సేవలు అందించగలగడం మా ఆనందంగా భావిస్తున్నామని తెలిపారు.

# రికార్డులన్నీ బ్రేక్.. రూ.2, కోట్లకు పైగా పలికిన గణేష్ లడ్డూ

## బండ్లగూడ జాగిర్ కీర్తి రిచ్ మండ్ విల్లాస్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** గణేష్ ఉత్సవాలు ఈ ఏడాది దేశవ్యాప్తంగా వైభవంగా జరిపే వేడుకల్లో ఒకటిగా నిలిచాయి. తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితి ఉత్సవాల ఘనంగా జరుగుతున్నాయి.మొన్నటివరకూ పూజలందుకుకున్న గణపయ్య ఇక గంగమ్మ ఒడికి చేరుతున్నాడు. నిన్నటివరకూ విభిన్నమైన విగ్రహాల ఏర్పాటుతో సందడి వాతావరణం కనిపించింది. ఇక నిమజ్జనం సందర్భంగా గణేష్ లడ్డూల వేలం ప్రతి ఏడాది ప్రజల్లో ఎంతో ఆసక్తి కలిగిస్తుంది. లడ్డూల వేలం ధరలు ప్రతి ఏడాది ఆకాశాన్నంటుతున్నాయి.రాజేంద్రనగర్ బంగ్లగూడ జాగిర్ కీర్తి రిచ్ మాండ్ విల్లాస్ వేసిన వేలం పాటలో గణేష్ లడ్డూ ఏకంగా రూ.2.3 కోట్ల రికార్డు ధర పలికింది.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కీర్తి రిచ్మండ్ విల్లా భవన సముదాయాలు ఉన్నాయి. ప్రతి ఏడాది వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఎందుకంటే కీర్తి రిచ్ మ%శీ%డ్ విల్లాస్ లో వేలం పాటలో ప్రతి ఏడాది గణేష్ లడ్డూ పాత రికార్డులను తిరగరాస్తోంది. ఈ క్రమంలో తాజాగా జరిగిన వేలంలో గణేష్ లడ్డూ ఏకంగా రూ.2.30 కోట్ల ధర పలికి సరికొత్త చరిత్ర సృష్టించింది. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఖరీదైన వేలంగా కీర్తి రిచ్ మాండ్ విల్లాస్ గణేషుడి లడ్డూ నిలిచింది.బండ్లగూడ జాగీర్ పరిధిలోని రిచ్ మాండ్ విల్లాలో నిర్వహించిన వేలంలో విల్లా నివాసితులు మాత్రమే హాజరవుతారు. గత ఏడాది ఇక్కడి లడ్డూ రూ. 1 కోటీ 87 లక్షల ధర పలికింది. తాజాగా మరో అరకోటి వరకు అధిక ధరకు లడ్డూను ఓ భక్తుడు సొంతం చేసుకున్నాడు. తొలిసారి ఇక్కడి గణేషుడి లడ్డూ రెండు కోట్లకు పైగా పలికి అందర్నీ ఆశ్చర్యపరిచింది. 2023లో రిచ్మండ్ విల్లా లడ్డూ రూ.1.26 కోట్లు ధరకు ఓ భక్తుడు దక్కించుకున్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా డాక్టర్ పాతూరి సప్నశ్రీ






**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికైన మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి ఎం యు పి ఎస్ లో ఉపాధ్యాయురాలు డాక్టర్ పాతూరి స్వప్నశ్రీ ఎస్ ఏ హిందీ , జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నికైంది. తాను చేసిన ఎన్నో కార్యక్రమాలకు 2020 లో సేవారంగంలో డాక్టరేట్ పొందారు. గత పాఠశాలలో వంద శాతం పదవ తరగతిలో ఉత్తీర్ణత 10/10 విద్యార్థుల గ్రేడింగ్ను సాధించారు. అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో కొరియోగ్రఫీ చేసిన విద్యార్థులకు బహుమతులు అందేలా కృషి చేశారు. ఆకట్టుకునే క్యాస్టంతో విన్నూతనంగా వ్యవహరించారు. విద్యార్థులకు తానే స్వయంగా క్యాస్ట్ మ్స్ ను అందించారు. హిందీ విషయంతో పాటు బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ప్రస్తుత పాఠశాల చెట్ల తిమ్మాయిపల్లిలో హిందీ కాకుండా గణిత ఉపాధ్యాయుల కొరత ఉన్నందున గణితం కూడా బోధిస్తున్నారు. హిందీలో టీ యల్ ఎం చేసి విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అనంతరం డాక్టర్ స్వప్నశ్రీ మాట్లాడుతూ ఈ అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగింది అని ఇంకా అత్యుత్తమ ఫలితాలు విద్యార్థులకు అందేలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# ఎస్ ఎఫ్ ఐ,డి వై ఎఫ్ ఐ,,సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, నర్రా రమేష్ కు విప్లవ జోహార్లు

## శోకసంద్రంలో సిపిఎం ఖమ్మం జిల్లా శ్రేణులు.

## చింతల రమేష్ డి వై ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు






**అక్షర విజేత ముదిగొండ:** సిపిఎం కమ్యూనిస్ట్ పోరాట యోధుడు, మంచి కమ్యూనిస్ట్ కి మారుపేరు, నీతి నిజాయితీకి నిలువుటద్దం, అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీకి వందలాది మంది కార్యకర్తలను అందించిన ధీశాలి,తను నమ్మిన సిద్ధాంతం మీద కట్టుబడి ఉండి,పార్టీలో జిల్లా, రాష్ట్ర స్థాయి బాధ్యతలు వచ్చే అవకాశం ఉన్న నిత్యం ఒక సామాన్య కార్యకర్తగా తనకు ఉన్న నైతిక విలువలను కాపాడుకొని, ఒక వైపు పార్టీ నాయకుడిగా మంచి ఉపన్యాసకుడిగా,కళాకారుడిగా,ప్రజా ప్రతినిధిగా,నేటికి అనేక వందల మంది కార్యకర్తలకు నిత్యం స్ఫూర్తినీ,సహలహాలను,సూచనలను అందిస్తూ జీవించిన ధన్యజీవి...నిస్వార్థ పరుడు కామ్రేడ్ నర్రా. రమేష్ అన్నకి విప్లవ జోహార్లు తెలుపుతూ.కన్నీటి నివాళితో

# జూనియర్ ఫ్రెండ్స్ వినాయక మండపం వద్ద శివపార్వతుల కళ్యాణం

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన పల్లె గోపాల్ గౌడ్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం జూనియర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లె మంజుల-గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి శివపార్వతుల కళ్యాణం, అన్నదాన వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె గోపాలరావు మాట్లాడుతూ జూనియర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఈ శివపార్వతుల కళ్యాణంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఏడు నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను జూనియర్ ఫ్రెండ్స్ నిష్ట నియమాలతో పూజలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, జూనియర్ ఫ్రెండ్స్ సభ్యులు ఆకుల మహేష్, మదుపు శివ సాయి, దారు రాఘవేంద్రరావు, జైన్ నరసింహారెడ్డి, కొత్త గణేష్, సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్టులు చెరుకూరి మహేందర్, హనుమంతు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిన ఉద్యమానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తి అని నాయకులు అసూయ మురళి పంతులు అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారన్నారు. మలి విడత తెలంగాణ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఈనెల 26 గా చాకలి ఐలమ్మ జయంతి లోపు విగ్రహాన్ని తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విగ్ర0 సుభాష్ గౌడ్ పెద్ద శంకరంపేట రజక సంఘం నాయకులు పాల్గొన్నారు..

# బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహూర, వాటర్ బాటిల్స్ పంపిణీ

## నిమజ్జన ఆనందంలో చిన్నారుల ఆటపాటలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వినాయక నిమర్జనం సందర్భంగా భక్తులకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహొర, వాటర్ బాటిల్స్ పంపిణీ. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనంలో పాల్గొంటున్న భక్తులకు ఇబ్రహీంపట్నం కొనకట్ట ఉప్పరిగూడ ఎక్స్ రోడ్డు దగ్గర, శేరిగూడ చెక్ డ్యాం, తుర్కయంజాల్ మసాబ్ చెరువు, అబ్దుల్లాపూర్ మెట్ ఇనాంగూడ చెరువుల వద్ద పెద్ద ఎత్తున పులిహొర, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వినాయక నిమర్జనం సందర్భంగా ఇబ్రహీంపట్నం 23 వ వార్డు చిన్నారులు బుల్లి గణపతులను చేతిలో పట్టుకొని తమ ఆటపాటలతో సందర్శకులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి, బూడిద నందరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, జిల్లా హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షుడు నరాల వెంకటేష్, గోపాల్, గొరిగే రమేష్, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణమనకు రూ. 10,000 విరాళం అందజేత...





**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సేవాసదనం మొదటి అంతస్తు నిర్మాణ నిధికి శ్రీమతి బి.యం.మణమ్మ రిటైర్డ్ హెల్త్ డిపార్ట్మెంట్ తన కుమారుడితో కలిసి శనివారం సంఘ భవనమును సందర్శించి ఆనందం పొంది సభ్యత్వం తీసుకున్నారు మరియు మొదటి అంతస్తు నిర్మాణ పనులను పరిశీలించి సంతోషం చెంది తనవంతు సహాయముగా నిర్మాణ నిధికి రూ. 10,000 విరాళం అందజేసినారు కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ మణమ్మ అక్క సేవాసదనం చూడడానికి వచ్చి ఆనందం చెంది విరాళం అందజేసినారు చాలా సంతోషం ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కోశాధికారి పంగనూరు లింగయ్య, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ అసం పాండరయ్య, మోటమర్రి పురుషోత్తం, బొల్లెద్దు లక్ష్మయ్య, అలంపల్లి శ్రీనివాస్, తాడురు సత్యం పాలుగోని దాతను ప్రశంసించిన్నారు.

# స్థానిక సంస్థల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రదర్శన



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలు అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో నోటీసు బోర్డులపై పెట్టడం జరిగిందని ఎంపిడివో వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిటిసి ఓటర్ల జాబితాలో గానీ లేదా పోలింగ్ స్టేషన్లో ఏర్పాట్లలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సోమవారం సాయంత్రం 5 గంటల లోపు మండల పరిషత్ కార్యాలయంలో తెలియచేయాలని ఎంపిడివో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు .ఆ తర్వాత ఓటర్ లిస్టులూ పోలింగ్ స్టేషన్లు అన్నీ కూడా ఫైనల్ చేయబడతాయని అయన అన్నారు. ఈ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నిక

## సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు



**అక్షర విజేత,చేవెళ్ల :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ సమావేశం నిర్వహించి నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లకు రోజురోజుకు పని భారం విపరీతంగా పెరిగిందని పని భారం వల్ల అంగన్వాడీ టీచర్లు అనారోగ్యాల పాలవుతున్నారని అయినా ప్రభుత్వం వారికి పని భారాన్ని తగ్గించడం లేదని అన్నారు ముఖ్యంగా అని అంగన్వాడిచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఫేస్ క్యాప్చర్ తొలగించాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో ఏదైనా ఒకటి కొనసాగించాలని ఎందుకంటే రెండు యాప్ లలో ఒకే రకమైన పని విధానం ఉందని అన్నారు అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసే ఆహార సామాగ్రి నాణ్యమైనవి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అంగన్వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా తుప్పరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల స్వప్న, కోశాధికారిగా మున్నూరు ఉమారాణి ఉపాధ్యక్షురాలుగా రాధా ప్రవీణ పద్మరాణి ప్రేమలత సహాయ కార్యదర్శులుగా కవిత సరస్వతి భూదేవి 20 మందిని ప్రాజెక్టు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సిఐటియు ఎర్రజెండా అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని అంగన్వాడీ టీచర్లకు పని భారం తగ్గే విధంగా ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించకుండా గత 20,30 సంవత్సరాల నుంచి ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించాలని డిమాండ్ చేశారు ఐసిడిఎస్ ను బలోపేతం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ చేవెళ్ల ప్రాజెక్టు,సెక్టార్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

# గణేశుడి లడ్డు వేలం1,50,000 వేల రూపాయలు రెండవ లడ్డు 81,000 దక్కించుకున్నారు

## ఆదర్శనగర్ శ్రీ బాలాజీ యూత్ అసోసియేషన్





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ ఆరంగర్ ఆదర్శ నగర్ లోని శ్రీ బాలాజీ యూత్ అసోసియేషన్ యువకులు వినాయకుని నిలబెట్టిన సిద్ధి బుద్ధి సమేత వర సిద్ధి వినాయక స్వామి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి 16 కేజీల మహాలడ్డును వేలంపాటలో పోటా పోటీన పడుతూ రూ.1,50,000లకు రవి నాయక్, కవిత, దంపతులు కైవసం చేసుకున్నారు అలాగే రెండవ లడ్డు వేలంపాటలో రూ. 81,000 కె.రవి నాయక్, దీపిక, దంపతులు దక్కించుకున్నారు.పాటదారులను శ్రీ బాలాజీ యూత్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు సత్కరించి లడ్డూను అందించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు. నరేందర్ నాయక్ మాట్లాడుతూ 22 సంవత్సరాలు పూర్తి కావడం ప్రతి సంవత్సరంలా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నిర్వహిస్తూ. లడ్డు కైవసం చేసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడి ఆశీస్సులు జీవితకాలం ఉండాలని అలాగే కోరిన కోరికలు తీర్చే గణపతి అయినా ఆ లంబోదరుడు ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం లడ్డు కైవసం చేసుకున్న అభిషేక్, రవి నాయక్ కు, శాలువలతో సన్మానాలు చేస్తూ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో నరేందర్ నాయక్, జగన్ నాయక్, రమేష్ యాదవ్, కేశవ్, మహేష్, రమేష్, దిలీప్, పర్ష, గణేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి వేడుకల్లో పూజలు చేసిన బీసీ నేత ఆర్.కృష్ణయ్య

## ఎంఎస్ఎఫ్ రాష్ట కార్యదర్శి వెంపటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఉస్మానియా యూనివర్సిటీ పీజీ లా కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థుల ఆహ్వానం మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య గణ నాథుని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంఎస్ఎఫ్ రాష్ట కార్యదర్శి వెంపటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాని ప్రారం భించి, భక్తులకు వడ్డించారు. ఈ సంద ర్భంగా మండప నిర్వాహకులు ఆర్ కృష్ణయ్యను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అందరికీ విఘ్నాలు తొలగి సుఖ సంతోషా లతో ఉండాలన్నారు. తొమ్మిది రోజులపా టు పూజలు అందుకున్న గణేష్ ని విద్యా ర్థులు... డప్పుచప్పుల మధ్య ల్యాండ్ స్కేప్ చెరువుకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయ కులు గడ్డం స్వామి, వంశీ, లక్ష్మీ నారా యణ, నీలేష్. సందీప్, ప్రేమ్ పలువురు విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# వినాయక శోభాయాత్రలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

## కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్





**అక్షర విజేత కామేపల్లి:-** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం కొత్త కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణనాథుడు కొలువై నవరాత్రి పూజలు, ఉత్సవములు జరుపుకొని శనివారం నాడు తన మాతృమూర్తి గంగమ్మ ఒడిలో నిమజ్జనం జరుపుకోవడానికి శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంట లతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు. మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, బోడ గణేష్, గూగులోతు కిషన్ బోడ రాజు,పాడిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బోడ గణేష్, తురక బిక్షం రాయల ఉపేందర్, తురక రవి,హరి , గొడుగు సాయి మంజుల వెంకన్న భాస్కర్, బత్తుల ఉమారాజు, మంజుల రామారావు గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎంద్ర సత్యం, గుగులోత్ రవి, మరియు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ అలసత్వం మూలంగా యూరియా కొరత

## యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడే రైతులను తాగుబోతులు పనికి మాలిన వాళ్ళు అని సంబోధించిన అధికారులు పై చర్యలు తీసుకోవాలి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

## ఘనంగా సిపిఎం నేత అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వరరావు 20 వర్ధంతి





**అక్షర విజేత వైరా:** కేంద్ర ప్రభుత్వం సకాలంలో రాష్ట్రాలకు అవసరమైన యూరియా సరఫరా చేయకపోవడంతో దేశవ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వైరా మండలం విప్పలమడక గ్రామంలో వ్యవసాయ కార్మికు ఉద్యమ నిర్మాత సిపిఎం నేత అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వరరావు 20 వర్ధంతి ఘనంగా నిర్వహించారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు తుమ్మల జాన్ పాపయ్య కుటుంబ సభ్యులు వేసి ఘనంగా నివాళులర్పించారు, గరిడేపల్లి స్మాల్ క స్థూపం వద్ద స్మారక స్థూపం వద్ద సిపిఎం జెండాను సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు ఎగరవేశారు ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి గరిడేపల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గరిడేపల్లి వెంకటేశ్వరరావు రెక్కల కష్టం పై బ్రతికే కష్టజీవులు హక్కుల కోసం ఉద్యమం నిర్మాణం చేసిన యోధుడని అన్నారు. ప్రజా ప్రతినిధిగా గ్రామ అభివృద్ధిలో ఎనలేని కృషి చేసిన ఆదర్శ జీవని కొనియాడారు. ప్రస్తుత ప్రపంచంలో పరిస్థితులు శరవేగంగా మార్పు చెందుతున్నాయని ఆ మార్పుల ప్రభావంతో అమెరికా ఆర్థిక ప్రయోజనాల కోసం భారతదేశ వ్యవసాయాన్ని దెబ్బతీసే కుట్ర చేస్తుందని అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశంలోకి రాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు విదేశీ పత్తి దిగుమతి సుంకం పూర్తిగా తొలగించడం మూలంగా 60 లక్షల మంది భారతదేశంలో పత్తి రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని పత్తి దిగుమతి సుంకాలు తిరిగి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా రైతులు యూరియా కొరత ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ తో పాటు వర్షాల్లో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం షట్ డౌన్ చేయటం తోపాటు విదేశాల నుంచి యూరియా దిగుమతి సకాలంలో చేయకపోవడంతో దేశంలో రుతుపవనాలు ఆశాజనకంగా వర్షాలు రావటంతో యూరియా అధికంగా వినియోగించే వరి విస్తరణం390 లక్షల హెక్టార్ల నుంచి 430 లక్షల హెక్టార్లకు మొక్కజొన్న విస్తీర్ణం 10 లక్షల అక్టార్లకు చేరుకుందని ఈ రెండు పంటల విస్తీర్ణం గతం కంటే 50 లక్షల హెక్టర్లు విస్తీర్ణం పెరగటంతో పెద్ద ఎత్తున రైతులు ఏరియా కోసం ఆందోళన బాట పట్టారని ఇప్పటికైనా ప్రభుత్వం కొరతను సరిదిద్ది రైతులకు అవసరమైన యూరియా అందించకపోతే దిగుబడిపై దాని ప్రభావం చూపి రైతులు ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గరిడేపల్లి సతీమణి దుర్గమ్మ కుమారుడు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో పాటు సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మ సుధాకర్ ఎస్కే మజీద్ ద్రోణాదుల నాగేశ్వరరావు బాణాల వెంకటరావమ్మ , ఎస్ కే జాని మియా, నల్లమల కోటేశ్వరరావు, చింత నిప్పు చంద్రావు బాణాల కృష్ణమాచారి రుద్రాక్షల వెంకటయ్య పుల్లయ్య గరిడేపల్లి పుల్లారావు రామారావు, వెంకటస్వామి గరిడేపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్ వినాయక లడ్డూ వేలం 5 లక్షల 51 వేలు







## అత్యధికంగా వేలం పాట పాడిన బుర్ర ప్రవీణ్ గౌడ్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్. 11 రోజుల పాటు భక్తులు భక్తి ప్రపత్తులతో నిత్య పూజలు నిర్వహించారు. గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నిత్య నూతన నైవేద్యంతో విఘ్నేశ్వరునికి అర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల గణనాథులన్నీ గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాయి. ఇంద్రానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుని లడ్డూ వేలం పాటలో బుర్ర ప్రవీణ్ గౌడ్ పాల్గొని 5 లక్షల 50 వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డును కుటుంబ సభ్యులకు ఇరుగుపొరుగు వారికి బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పంపిణీ చేస్తారు. మిగిలిన ప్రసాదాన్ని పంటచేలలో చల్లితే పంట దిగుబడులు అధికంగా వస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్ బోండల శ్రీనివాస్ ఇంద్రానగర్ కాలనీవాసులు ప్రజలు భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామాజీపేటలో 'అయోధ్య శ్రీరామ రథం'






**అక్షరవిజేత,రాయికల్ :** "శ్రీరామ జయరామ జయజయరామా" మనసులో స్మరించుతూ 'రామ! శ్రీ రామ! నిత్యం కొలిచే దైవం కౌసల్యారాముడు, కోదండరాముడు అయోధ్యరాముడు. శ్రీరాముడు రామాజీపేట గ్రామానికి అయోధ్యశ్రీసీతారా మచంద్రస్వామి రథం(రామరథం) విచ్చేసి గ్రామప్రజల భక్తితో శ్రీ రాముడు ఆశేష పూజలందుకున్నాడు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అయోధ్య నగరం నుండి శ్రీ సీతారామచంద్రస్వామి రథం (రామరథం) చేరుకుని గ్రామంలోని శ్రీ రామాలయం వద్ద శ్రీ సీతారామచంద్రస్వామిరథముకు ఆసీనులైన స్వామికి పూజలు చేసిన పిమ్మట పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరిన రథమును గ్రామప్రజలు ఆహ్వానిస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి కి మంగళ హారతులతో స్వాగతం పలికి పూలమాలలు, తులసిదళాలతో దీప,ధూప ఫలనైవేద్యాలను దక్షిణ తాంబూలాలను సమర్పించి భక్తితో""" శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే""" అని స్మరిస్తూ జై శ్రీరామ్ జై శ్రీరామ్ నోరార పలుకుతూ స్వామివారికి విశేష పూజలను చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి రామరథం గ్రామంలోని వీధి వీధినా మంగళ హారతులతో రామ భజనల మధ్య ఊరేగింపుగా సాగుతూ ప్రజలకు శ్రీరాముడి దర్శనభాగ్యం కలిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రామాలయ కమిటీ అధ్యక్షుడు కొలరాజు, గ్రామ నాయకులు వాసవి రవి ఆకుల మహేష్, కోల శంకర్,ఎన్నుగంటి రవి,గుజ్జులమోహన్ రెడ్డి, ఇద్దం స్వామిరెడ్డి ఎర్రరెడ్డి, గంగారెడ్డి, రాజారెడ్డి, అంబల్ల శివకుమార్, వి.శ్రీనివాస్,ఎల్లిపాక రవికుమార్, రథ అర్చకులు (నిర్వాహకులు) భూమరెడ్డి,శ్రీనివాస్, ఏకల్ కార్యకారిని తిరుక్కోవల జ్యోత్స్న, భక్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గణేష్ నిమజ్జన శోబాయత్ర

## శాంతియుతంగా, ప్రశాంతంగా నిమజ్జనం





**అక్షర విజేత, ఏర్గట్ల :** మండల కేంద్రం ఏర్గట్లతో పాటు మండలంలోని గ్రామాలలోగణేష్ నిమజ్జన శోభాయాత్ర ఆద్యంతం భక్తి, భజనలతో, యువకుల నృత్యాలతో ప్రజలను అలరించింది. భక్తులతో జై బోలో గణేష్ మహారాజ్ కీ జై అంటూ నినాదాలు హోరెత్తాయి. శోభాయత్రలో భక్తులకు వాహనాల వద్ద ప్రసాద వితరణ నిర్వహించారు.నిమజ్జనం పోలీసు పర్యవేక్షణలో శాంతియుతంగా, ప్రశాంతంగా ముగిసింది.

# ఎస్ వి కంటి ఆసుపత్రి నందు ఘనంగా గురు పూజోత్సవం

## శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ




**అక్షర విజేత ఖమ్మం:-** మయూరి సెంటర్లో గల ఎస్. వి కంటి ఆసుపత్రి నందు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా టీచర్ల కు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధి కి పాటు పడాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు డాంఎ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ మాట్లాడుతూ విద్యను అందరికి చేరే లక్ష్యం తో ముందుకు వెళ్ళాలని చదువుకు సంబంధించిన విషయాలు వాట్సాప్ లేదా సోషల్ మీడియా ద్వారా విద్యార్థిని విద్యార్థులకు చేరవేయాలని టీచర్లనీ కోరారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ వారు సన్మాన గ్రహీతలకు శాలువా మరియు పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మాన కార్యక్రమం నీ గణంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య సన్మాన గ్రహితగ విచ్చేసిన పెద్దలు పాలవెల్లి అమృత రావు కి వారి శిష్యులు డాంఎ దరిపల్లి కిరణ్ శిరస్సు వంచి పాదాభివందనం చేశారు.

**సన్మాన గ్రహీతలు:**

1)సిలివేరు లక్ష్మి - ఎస్. జి. టి
2)బొడ్డుపల్లి వేణు - మ్యాథ్స్
3)డాంఎ దరిపల్లి కిరణ్ - కంప్యూటర్ సైన్స్
4)బొమ్మనపల్లి నాగేశ్వరావు - తెలుగు
5)బొడ్డుపల్లి రవి - ఫిజిక్స్
6)కొలిచలం ఉపేందర్ రావు - కంప్యూటర్
7)పాలవెల్లి అమృతరావు - సోషల్
8)అవునూరి అశోక్ - మ్యాథ్స్
9)శాతరాజుపల్లి జాని - జోలజీ

ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా, అధ్యక్షులు డేర్ విద్యాసంస్థల అధినేత డాంఎ దరిపల్లి కిరణ్, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ళ వెంకటరమణ, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు, సొసైటి ప్రధాన కార్యదర్శి ఇల్లాసాగర్ ప్రసాద్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొగ్లిచర్ల వెంకటేష్, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, సొసైటి ఉప అధ్యక్షులు కాంపాటి హనుమంతరావు, ట్రస్ట్ ఉప అధ్యక్షులు కాంపాటి రమేష్, ట్రస్ట్ యువత రాచర్ల రాజు, సంయుక్త కార్యదర్శి గుమ్మిడెల్లి సైధరావు, ప్రసార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, విద్య విభాగం అవునూరి అశోక్, మీడియా విభాగం శాతురాజుపల్లి చందు మరియు తధితరులు పాల్గొన్నారు.

# భక్తిప్రపత్తులతో గణేష్ నిమజ్జనం ... వాడవాడలా కోలాహలం







## గంగమ్మ ఒడిలోకి తరలింపు
## జెండా ఊపి శోభా రథయాత్రను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు

అక్షర విజేత, నిజానూబాద్ ప్రతినిధి : నగరంలో వాడవాడలా తొమ్మిది రోజులపాటు భక్తులతో పూజలందుకున్న గణనాథులను ప్రజలు ఎంతో భక్తిప్రపత్తులతో నిమజ్జనం చేశారు. శనివారం ఉదయం నుంచి వాడవాడలా కొలువుదీరిన వినాయకులను శోభయాత్ర ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన ఉత్సవాన్ని దుబ్బ వినాయక ఉత్సవ మండలి ఆధ్వర్యంలో మండపం నిర్వాహకులు అనందోత్సాహ%శీ%గా నిర్వహించారు. ఈ వినాయక శోభాయాత్రలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భక్తుల శోభ యాత్ర కు మహిళలు మంగళహారతుల తో స్వాగతం పలికారు. గణపయ్య మీఆశీస్సులు మాకు అందివ్వాలని ఆటుకులు బెల్లం నైవేద్యంగా సమర్పించారు. తెలంగాణలోని నిజామాబాద్ గణపతి ఉత్సవాలు ప్రత్యేకతను చాటు కొనేలా గణేష్ నిమజ్జనం ఆదే ఒరవడితోసాగింది. ఉదయం నుంచి జిల్లా కేంద్రంలోని గణేష్ నిమజ్జన బావి వద్ద ఆధిక సంఖ్యలో గణేష్ విగ్రహాలు తరలివచ్చాయి. మూడు అడుగుల కంటే తక్కువగా ఉన్నవినాయకులను వినాయక భావి వద్ద నిమజ్జనం చేయగా, భారీ విగ్రహాలను బాసరలోని గంగానదికి తరలించారు. ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుని నిమజ్జనానికి తరలివచ్చారు. భక్తుల కోలాటాలు డప్పు చప్పుళ్లు వాయిద్యాలతో నృత్యా లతో వినాయక నిమజ్జనం కొనసాగింది. వినాయక నిమజ్జన శోభాయాత్ర దుబ్బ నుంచి ప్రభాస్ టాకీస్ లలిత మహల్, రైల్వే గేట్, పాత గంజి 1 టౌన్, నెహ్రూ పార్క్, బర్కత్పుర, గురుద్వారా, పెద్ద బజార్ గోల్ హనుమాన్, పులాంగ్ చౌరస్తా, వినాయక్ నగర్ వినాయక బావి వరకు కొనసాగింది. రథయాత్రను దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. ఉదయం నుంచి నిమజ్జనాలు వేడుకగా ఉత్సవాలు జరుపుకున్న వినాయకులు నిమజ్జనానికి తరలివెళ్లారు. ఉదయం నుంచి ప్రారంభమైన నిమజ్జన యాత్ర రాత్రి వరకు కొనసాగింది. నగరపాలక సంస్థ ఉదయం నుంచి వినాయక నగర్ బావి వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనంపూర్తయ్యే విధంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు, నిమజ్జన కార్యక్రమం సాఫీగా సాగేలా ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఈ సందర్భంగా గోల్ హనుమాన్ వద్ద సంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వివిధ మండపాల వారికి అభినందనలు తెలిపారు. సంస్కార భారతి ఇందూర్ ఆధ్వర్యంలో నగరంలో వెలసిన గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ఉత్తమ గణేశ్ మండలి పురస్కారాలు జరిగిందని సంస్కార భారతి అధ్యక్షులు రాజ్ కుమార్ సుబేదార్, ప్రధాన కార్యదర్శి, పి.కార్తీక్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఎకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, పార్టీ నాయకులు, రాజ్ కుమార్ సుబేదార్, రాష్ట్ర బాధ్యులు చామకూర శ్రీనివాస్ రెడ్డి, కందకుర్తి ఆనంద్, నగుర్తి శంకర్, సూరం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి..

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..
## బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని.



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట్ లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని నరసింహ చారి.చిలపల్లి మాజీ ఎంపిటిసి దామోదర్.. పెద్ద శంకరంపేట్ మాజీ వార్డు సభ్యులు హరికిషన్ తో పాటు కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి దాదాపు 50 మందికి పైగా కార్యకర్తలు మహిళలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేస్తుందని విమర్శించారు.. రైతులకు సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో పాటు వ్యవసాయానికి కరెంటు కోతలు విధిస్తూ అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీతోనే పెద్ద శంకరంపేట్ మండలం అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను సైతం అన్ని రకాలుగా మోసం చేస్తుందన్నారు.. ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే అబద్ధాలు చెబుతున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక రకాలుగా మోసం చేస్తుందని పేర్కొన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అందరిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.,నాయకులు బి దత్తు,సురేష్ గౌడ్, మాణిక్ రెడ్డి ,నీల కంటి విట్టల్, రవీందర్, విట్టల్ గౌడ్, బూత్కారి సుభాష్ ,చంద్రశేఖర్, శంకర్ గౌడ్, అశోక్, శంకరయ్య, ప్రకాష్ , యాదుల్, దుర్గయ్య ,ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# వైభవంగా గణేశుడి లడ్డూ వేలం



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ వార్డులో గల గణేశుని లడ్డూలకు మంచి డిమాండ్ ఏర్పడుతోంది. ఇబ్రహీంపల్లి గ్రామంలో లడ్డూ వేలంపాటలో నక్కలపల్లి మల్లేష్ 140,000వేల రూపాయలకు కైవసం చేసుకొగా రెండవలడ్డు ఎన్ను రేవంత్ రెడ్డి 1.05000వేలకు కైవసం చేసుకున్నారు. గణపతి లడ్డూ వేలం పాటకు జనాల్లో క్రేజ్ పెరిగింది. లడ్డూని సొంతం చేసుకునేదుకు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గన్నారు. లడ్డూను వేలంపాటలో దక్కిచుకున్న మల్లేష్, రేవంత్ రెడ్డిలను, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మల్లేష్, రేవంత్ రెడ్డిలు గణపతి లడ్డూ ప్రసాదాన్ని వేలంపాటలో దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు, వచ్చే ఏడాది చవితి వేడుకలు మరింత వైభవంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున వినాయక లడ్డు వేలం పాట పాడామని తెలిపారు

# కొత్తపల్లిలో వైభవంగా గణేష్ నిమజ్జనం




**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో వరసిద్ధి వినాయక యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 19 అడుగుల భారీ వినాయకున్ని శనివారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. ఇంత పెద్ద వినాయకుని విగ్రహం పాపన్నపేట మండలంలో అతిపెద్దదిగా నిలిచింది. యువజన సంఘం యూత్స్ 200 కిలోమీటర్ల దూరమైన కోరుట్ల నుండి నాలుగు రోజులు శ్రమించి కొత్తపల్లికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా వారిని గ్రామ పెద్దలందరు అభినందించారు. భారీ వినాయకుని చూడటానికి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అందరి సహాయ సహాకారాలతో నెలకొల్పిన వినాయకుని ఏర్పాటు పట్ల ప్రజల్లో ఉన్న హిందూత్వాన్ని చాటి చెప్పారు.యువతలో మంచి హైందవ సమాజం నిర్మాణంలో భాగంగానే భారీ వినాయకుని నెలకొల్పటం విశేషంగా చెప్పవచ్చు.దీనితో రాబోయే రోజుల్లో మరింతగా హిందూ ధర్మం పరిఢవిల్లాలని కోరుకుందామని యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈనిమజ్జనం కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు డప్పు చప్పులు,బ్యాండ్ మేళాతాళాలతో, భక్తి ఆట పాటలతో భక్తిరసమయ గీతాలను అలపిస్తూ నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.

# విజయ విహార్ కాలనీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## దిక్సూచి ఉపాధ్యాయులకు సన్మానం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ మచ్చబొల్లారం డివిజన్ విజయ విహార్ కాలనీలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ ఉపాధ్యాయుడు బాల్ చంద్రం సోదరుడు స్వర్గీయ జె. ప్రభాకర్ జ్ఞాపకార్థం ఈ వేడుకను జరిపి ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కాలనీ అధ్యక్షులు చెరుకు నరేష్ రెడ్డి మాట్లాడుతూ "చిన్నతనం నుండే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ భావి తరాలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వం. విద్య నేర్పిన గురువులను పూజించే గొప్ప సంస్కృతి మన దేశానిదే" అని పేర్కొన్నారు. అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం జీవితాలు ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఉపాధ్యాయుడు బాల్ చంద్రం మాట్లాడుతూ %-% "తన సోదరుడు ప్రభాకర్ జ్ఞాపకార్థం ఉపాధ్యాయులను సన్మానం చేయడం గర్వకారణం. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏడాది నిర్వహిస్తాం" అని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ ఉపాధ్యాయులైన జి. పావని, శ్రీనివాస్ చారి, చిన్న బక్కప్ప, ఎం. వెంకటేశ్వర్, డాన్స్ టీచర్ ఎన్. ఉమా రాజిరెడ్డి, కే. సౌజన్యలకు శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అలాగే బెస్ట్ స్టూడెంట్స్‌గా ఎంపికైన జి. రాధ, కే. ఆర్యన్, జె. దేవాంశీలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, రవికుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ చారి, గోపి, నాగలక్ష్మి, మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాజిరెడ్డి, కృష్ణారావు, మహేశ్వరి, భవాని, అనిత, లక్ష్మి, వాసవి, నాగమణి, రమాదేవి, సుజిత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కు నేషన్ బిల్డర్ అవార్డు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఉపాధ్యాయ దినోత్సవాన్నిపురస్కరించుకొని రోటరీ క్లబ్ నిజామాబాద్ సభ్యులు జక్రాన్ పల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కె సుధారాణికి ఉత్తమ సేవకు గాను నేషన్ బిల్డర్ అవార్డుతో ఘనంగా సన్మానించారు. విద్యార్థి జీవితంలో గురువుల పాత్ర ఏన లేనిదని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఅడ్వకేట్ గోపాల్ రెడ్డి , రోటరీ క్లబ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాం అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జావర్, నజీర్, సుకన్య, గ్రీష్మ, ఇఫ్రా తదితరులు పాల్గొన్నారు.


# శివార్ వెంకటాపూర్ ఉపాధ్యాయుడు సిహెచ్ మధు కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్



**అక్షర విజేత గజ్వేల్ :** ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా జిల్లా కేంద్రంలో ని టిటిసి భవన్ లో జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న సిహెచ్ మధును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులో భాగంగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, పిఆర్ టియు మార్కూక్ మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సింహులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుకుశుభాకాంక్షలు తెలియజేశారు.

# భాగ్యనగర్ వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్ :** భాగ్యనగరంలోని పలు వినాయక విగ్రహాలను దర్శించుకొని రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పలు వినాయక విగ్రహాల వద్ద శనివారం రోజు ప్రత్యేక పూజ నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం భక్తుల కోలాటాల మధ్య అంగరంగ వైభవంగా ట్యాంక్ బ్యాండ్ లో భక్తులు నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జనంలో రామకోటి రామరాజు పాల్గొని వినాయకుణ్ణి నిమజ్జనం చేశారు. అనంతరం మాట్లాడుతూ 9రోజుల పాటు భక్తులు భక్తి, శ్రద్ధలతో గణపతిని పూజించి అనంతరం గంగమ్మ ఒడిలో వేయడం ఓ అద్భుత ఘట్టం అన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఈ నిమజ్జనంలో పాల్గొనడం మధురానుభూతి అన్నారు. దేశ ప్రజలందరు సుఖ సంతోషాలతో చూసుకోవాలని గణపయ్యను వేడుకున్నామని తెలిపారు.

# శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించిన హరీష్ రావు



**అక్షర విజేత గజ్వేల్:** జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కొన్ని రోజుల క్రితం కాలు ప్యాచర్ కావడంతో శనివారం మాజీ మంత్రి హరీష్ రావు,సంగా రెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిసి జగదేవపూర్ లోని వారి నివాసంలో శ్రీనివాస్ గౌడ్ ను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డీసిసిబి డైరెక్టర్ అంజన్న, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి కిరణ్ గౌడ్, స్థానిక అధ్యక్షులు బుద్ధ నాగరాజు,మాజీ వార్డు సభ్యులు మహేష్,మాజీ కో ఆప్షన్ ఇక్బాల్,మాజీ వార్డు సభ్యులు పాతిమ ఆలిం, నాయకులు వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,సర్పంచ్ మాజీ యాదవ రెడ్డి,భాస్కర్,శ్రీను,మహేందర్,ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణపతి నిమజ్జనం



**అక్షర విజేత పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపాలిటీ12వ. వార్డు బజరంగదళ్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సాహాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిసాయి శనివారం రోజున గ్రామంలో నీ మీవిద మండపాల ప్రతిష్టించిన విగ్నేశ్వరుని విగ్రహాలను భక్తులు ఊరేగింపు గా తీసుకువెళ్లి నిమగ్నం చేశారు డప్పులు భజనలు నడుమ గణపతి బొప్పా మోరియా నినాదాలతో ఊరంతా మారుమోగింది భక్తులు ఉత్సాహంగా ముక్కు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో యువకులు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పెన్షన్ దారుల సన్నాహక మహాసభను విజయవంతం చేయాలి

రాగల్ల ఉపేందర్ మాదిగ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**అక్షర విజేత,చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 8వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో పెన్షన్ పెంచాలి, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభ విజయవంతం కోసం కొందుర్గ్ మండలం, ఉమ్మెంత్యాల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణ ముందు పెన్షన్ దారుల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఆనేగల్ల ఆనంద్ మాదిగ అధ్యక్షత వహించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పాల్గొని ప్రసంగించడం జరిగింది. పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పెంచరు.అడగాల్సిన వాళ్లు అడగరు. ఇదెక్కడి అన్యాయం చేయూత పెన్షన్ 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి గారు 22 నెలలు కావోస్తున్న ఇచ్చిన మాటను అమలు చేయకుండా పెన్షన్ దారులైన పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నాడని ప్రకటన పెన్షన్ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేర్చకపోతే లక్షలాది మంది చేయూత పెన్షన్ దారులతో ప్రభుత్వంపై ప్రత్యేక్ష యుద్ధాన్ని కొనసాగిస్తామని, వారినీ 21 నెలలుగా మోసం చేస్తున్న వారికి పెన్షన్ దారుల శక్తి ఏంటో ఉద్యమ రూపంగానే చూపిస్తామని హెచ్చరిక.చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సభ్యులు కర్నే శ్రీనివాస్ ఘాటైన హెచ్చరిక



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్దశంకరంపేట ప్రజల చెమట చుక్కలతో సంపాదించిన భూములను దోచుకొని, భూదందాలు చేసి అమాయకులను ఇబ్బంది పెట్టిన కొందరు నాయకులు ఇప్పుడు కొత్త ముసుగు కప్పుకుని అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బు ఉందన్న అహంకారంతో రాజకీయ లబ్ధి పొందాలనే కుతంత్రం చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు కర్నే శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు. పెద్దశంకరంపేట ప్రజలు అమాయకులేమీ కారు. ప్రతి అక్రమాన్ని, ప్రతి దందాను గమనిస్తున్నారు. తగిన సమయంలో గుణపాఠం చెప్పక తప్పదు. ప్రజల రక్తాన్ని పీల్చి, వారి కష్టాలపై అడ్డదారులు వేసినవారు అధికార పార్టీ లోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ పేరుతో మళ్లీ మోసగించాలనే యత్నం చేయడం సహించబడదు" అని ఆయన గట్టిగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పెద్దశంకరంపేటలో బలంగా నిలవాలంటే, ప్రజల రక్తంతో దాహం తీర్చుకునే ఇలాంటి నాయకులు పార్టీలోకి రావడానికి తలుపులు మూసివేయాల్సిన అవసరం ఉందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యమై ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి అవినీతి, భూదందా నేతలకు చోటు లేదని ఆయన తేల్చిచెప్పారు.

# రుద్రూర్ లో శ్రీ సిద్ధి సార్వజనిక్ గణపయ్యను దర్శించుకున్న మానాల





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రుద్రూర్ లోని శ్రీ సిద్ధి సార్వజనిక్ గణేష్ మండలి వినాయక ప్రతిష్టాపన 75 సంవత్సరాల వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శనివారం వినాయకుడిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్, రుద్రూర్ మండల అధ్యక్షులు అరుణ్, మోస్ర మండల అధ్యక్షులు లక్ష్మణ్,పోతంగల మండల అధ్యక్షులు శంకర్, మాజీ ఎంపీపీ దశ గౌడ్, కార్తీక్, కర్కే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్









ఆర్మూర్, ఉమ్మెడ, యంచ గోదావరి వద్ద నిమజ్జనం తీరుతెన్నుల పరిశీలన

ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ పూజలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆయా ప్రాంతాలను సందర్శిస్తూ, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. వినాయకులను నిమజ్జనం చేసిన ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు, నందిపేట మండలం ఉమ్మెడ, నవీపేట్ మండలం యంచ గోదావరి బ్రిడ్జి తదితర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి, వినాయక విగ్రహాల నిమజ్జనం తీరుతెన్నులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఏ చిన్న ప్రమాదానికి సైతం ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లు, బోట్లు, మెడికల్ టీంలు, క్రేన్ సదుపాయాలు, లైటింగ్, అంబులెన్స్ తదితర వసతులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన విధులను పక్కాగా నిర్వహిస్తూ, నిమజనోత్సవం ప్రశాంతంగా ముగిసేలా చూడాలని అధికారులకు హితవు పలికారు. కాగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో సార్వజనిక్ గణేష్ మండలి వద్ద ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, నుడా ఛైర్మన్ కేశ వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి, మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర రథం వద్ద టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు, కలెక్టర్, సీ.పీ లకు స్వాగతం పలికారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు సైతం కలెక్టర్ తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సార్వజనిక్ గణేష్ మండలి సభ్యులు జెండా ఊపి శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. అందంగా అలంకరించిన సార్వజనిక్ గణేష్ మండలి శోభాయాత్ర రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విఘ్నేశ్వరుని కృపతో తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆకాంక్షించారు. కాగా, గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఆనందోత్సాహాల నడుమ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. భారీ విగ్రహాలను గోదావరి నదిలో నిమజ్జనం చేసే యంచ, ఉమ్మెడతో పాటు అన్ని మండల కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. నిమజ్జోనోత్సవం సాఫీగా సాగేలా పర్యవేక్షించేందుకు సెక్టోరల్ అధికారులను నియమించామని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, సరిపడా సంఖ్యలో క్రేన్లు, ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేస్తున్నాయని, బారికేడ్లు, విద్యుత్ దీపాలు వంటి వసతులు నెలకొల్పామన్నారు. నిమజ్జన శోభాయాత్రను కలెక్టరేట్ తో పాటు సీ.పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కాగా, శోభాయాత్ర సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

# ఊరియ కోసం తిప్పలు పడుతున్న రైతుల గాథ



**అక్షర విజేత వాజేడు :** రైతు అన్నవాడే దేశానికి అన్నదాత. ఆయన చెమట చిందిస్తేనే మనకు అన్నం దొరుకుతుంది. కానీ నేడు మన రైతు పెద్ద సమస్యల్లో ఇరుక్కొని జీవనం సాగిస్తున్నాడు. ఆ సమస్యల్లో ఊరియ (%ఖతీమ్లు%) కొరత ఒకటి.

**రైతు పరిస్థితి:**

ప్రతి పంటకి ఎరువు తప్పనిసరి. ముఖ్యంగా వరి, మక్కజొన్న, పత్తి, చెరకు వంటి పంటలకు ఊరియ చాలా అవసరం. కానీ రైతు ఊరియ కోసం లైన్లలో గంటల తరబడి నిలబడి తిప్పలు పడుతున్నాడు. కొన్నిసార్లు దుకాణం దగ్గర రాత్రంతా గడపాల్సి వస్తోంది. ఊరియ కొరత కారణాలు: సరఫరా సరిగ్గా జరగకపోవడంఅక్రమ రవాణా, దాచిపెట్టడంఊరియను బ్లాక్ మార్కెట్‌కి మళ్లించడం రైతులకు సమయానికి ఇవ్వకపోవడంఇవే రైతును మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బ్లాక్ మార్కెట్ దందా: రైతు లైన్‌లో నిలబడి దుకాణం దగ్గర ఊరియ కోసం వేచి ఉంటే, మధ్యవర్తులు బ్లాక్ మార్కెట్‌లో డబ్బులు తీసుకుని ఊరియ అమ్మేస్తున్నారు. రైతు నష్టాలు: ఊరియ లేక పంటలు సరిగ్గా పెరగవు. పసుపు రంగులో ఆకు మారిపోతుంది. దిగుబడి తగ్గుతుంది. అప్పటికే విత్తనాలు, నీరు, డీజిల్ ఖర్చు చేసి రైతు పెట్టుబడులు పెడతాడు. కానీ ఊరియ దొరకక పంట నష్టపోతే రైతు అప్పుల బారిన పడతాడు.రైతు వేదన: ఒక రైతు చెబుతున్నాడు %-%"మాకు ఊరియ ఇవ్వడం లేదు. రాత్రింబవళ్లు లైన్‌లో నిలబడి, చివరికి ఖాళీ చేతులతో ఇంటికి వెళ్తున్నాం. పంట పాడైపోతే మాకేం మిగులుతుంది?"ఇది కేవలం ఒకరి వేదన కాదు, లక్షలాది మంది రైతుల గుండె చప్పుళ్లే. ప్రభుత్వ వైఫల్యం: ప్రభుత్వం తగినంత స్టాక్ ఉందని చెబుతుంది. కానీ రైతు చేతికి రావడం లేదు. కౌంటర్‌ల వద్ద అవినీతి, మధ్యవర్తుల దందా ఆగడం లేదు. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు రైతు ఆత్మహత్యలు ఆగవు. పరిష్కార మార్గాలు: ఊరియ సరఫరా కఠిన నియంత్రణలో జరగాలి.రైతు ఆధార్, పంట సర్వే ఆధారంగా నేరుగా అందించాలి.బ్లాక్ మార్కెట్ దందా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఊరియ సరఫరాను డిజిటల్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించాలి.రైతులకు ప్రత్యామ్నాయ ఎరువులపై అవగాహన కల్పించాలి. రైతు భవిష్యత్తు: ఊరియ సమస్య పరిష్కారం అయితే రైతు ఉత్పత్తి పెరుగుతుంది. దిగుబడి పెరిగితే రైతు సుఖంగా జీవించగలడు. రైతు బలమైనప్పుడే దేశం బలంగా నిలుస్తుంది.

**రైతు క్యూల దృశ్యం:**

గ్రామాల్లో, మండల కేంద్రాల్లో ఎరువుల డిపోలు వద్ద చూసే దృశ్యం హృదయాన్ని కలచివేస్తుంది. ఉదయం లేవగానే రైతులు తమ ఎద్దులు, ట్రాక్టర్లు లేదా సైకిళ్లపై ఎరువుల కోసం బయలుదేరుతారు. కొందరు అక్కడే రాత్రి గడపాల్సి వస్తోంది. ఒకవైపు భార్యలు, పిల్లలు ఇంట్లో పంటల గురించి ఆందోళన చెందుతుంటే, మరోవైపు రైతు తన చెమటతో కాకుండా అవమానంతో తడుస్తున్నాడు.

**సబ్‌సిడీ పేరుతో మోసం:**

ప్రభుత్వం రైతులకు సబ్‌సిడీ రేటు మీద ఊరియ అందిస్తామని చెబుతుంది. కానీ వాస్తవంగా బ్లాక్ మార్కెట్‌లో సబ్‌సిడీ ఊరియే ఎక్కువ ధరకే అమ్మబడుతోంది. సబ్సిడీ రైతు చేతికి కాకుండా మధ్యవర్తుల జేబుకే వెళ్తోంది.

**పంటలు పాడవడం:**

ఊరియ అందక ఆలస్యం కావడంతో పంటలు పసుపు రంగులోకి మారిపోతున్నాయి. పొలంలో నిలిచిన పంట రైతు కళ్లముందే నశిస్తోంది. పంట పాడవడం అంటే రైతు కష్టమే కాదు, దేశం ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది.

**రైతు ఆత్మహత్యల కారణం:**

ఊరియ దొరకక, పంట నాశనం కావడంతో అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేస్తున్నారు. ఇది కేవలం వ్యక్తిగత విషాదం కాదు, సమాజానికి ఒక పెద్ద హెచ్చరిక.

**రైతు హక్కు:**

ఊరియ అనేది రైతుకి ఒక సహజ హక్కు. ఎందుకంటే రైతు పంట పండిస్తేనే మనం తినగలుగుతాం. రైతుకి ఊరియ దొరకడం అనేది ఒక దానం కాదు, అది అతని ప్రాథమిక హక్కు.

**సామాజిక ప్రభావం:**

ఊరియ కొరత వల్ల పంట దిగుబడి తగ్గితే, మార్కెట్‌లో ధాన్యం ధరలు పెరుగుతాయి. దీని ప్రభావం నేరుగా వినియోగదారులపై పడుతుంది. కాబట్టి రైతు సమస్య అనేది రైతు సమస్య మాత్రమే కాదు, అది ప్రతి ఒక్కరి సమస్య.

**అవగాహన అవసరం:**

రైతులు రసాయన ఎరువులపై మాత్రమే ఆధారపడకుండా, జీవ ఎరువులు, సేంద్రీయ ఎరువుల వాడకం పెంచుకోవాలి. ప్రభుత్వమూ దీనిపై శిక్షణా శిబిరాలు నిర్వహించి, రైతులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలి.

**బాధ్యత ఎవరిది?**

రైతు ఊరియ కోసం తిప్పలు పడకూడదు. సరఫరా వ్యవస్థ సరిగా నడవకపోతే అది ప్రభుత్వ వైఫల్యం. బ్లాక్ మార్కెట్ ఆగకపోతే అది అధికారుల నిర్లక్ష్యం. కాబట్టి రైతు కన్నీళ్లు తుడవడం ఒక బాధ్యతగా ప్రభుత్వమే కాక, సమాజమంతా తీసుకోవాలి.

**యువత పాత్ర:**

గ్రామాల్లో యువత రైతులకు సహాయం చేయాలి. ఎరువుల డిపోల వద్ద అవినీతి జరిగితే, వెంటనే ఫిర్యాదు చేసి రైతు హక్కు సాధించాలి. రైతు సమస్యను తన సమస్యగా భావించే నూతన తరమే ఈ దేశానికి వెలుగును తెస్తుంది.19. పంటకాలంలో ఒత్తిడి: రైతుకి పంటకాలం అంటే ఒక యుద్ధం లాంటిది. విత్తనం వేసిన రోజు నుండి పంట కోత వరకు ప్రతి రోజు ఒక పోరాటమే. వర్షం పడుతుందా? ఎరువు దొరుకుతుందా? పంట నిలుస్తుందా? అన్న ఆందోళనలు ఆయనను వేధిస్తూనే ఉంటాయి. అలాంటప్పుడు ఊరియ కోసం లైన్‌లో నిలబడటం ఆయనకు శిక్షలా మారుతోంది.

**రైతు కుటుంబ స్థితి:**

ఊరియ దొరకక పంట పాడవుతుంటే, రైతు ఇంట్లో పిల్లల విద్య, కడుపు నింపే ఆహారం అన్నీ సమస్యలవుతాయి. కొందరు రైతు భార్యలు బంగారం అమ్ముకుంటూ అప్పులు తీర్చుతున్నారు. పిల్లలు చదువులు మానేసి పనికి వెళ్ళిపోతున్నారు.

**ఊరియ కొరత వల్ల కలిగే ఆర్థిక ప్రభావం:**

పంట దిగుబడి తగ్గితే రైతు ఆదాయం పడిపోతుంది. ఆదాయం తగ్గితే అప్పులు తీర్చలేడు. అప్పులు పెరిగితే బ్యాంకులు, ప్రైవేట్ అప్పుదారులు ఒత్తిడి పెంచుతారు. చివరికి రైతు ఆత్మహత్యల దారిలో నడవాల్సి వస్తుంది.

**రైతు పోరాటాలు:**

చాలా చోట్ల రైతులు రహదారుల మీద బైఠాయించారు. "మాకు ఊరియ ఇవ్వండి" అని నినాదాలు చేశారు. కొందరు రైతులు మంత్రుల ఇళ్ల ముందు ధర్నాలు చేశారు. కానీ ఇవన్నీ పెద్దగా ఫలితాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే మధ్యవర్తుల దందా అంత బలంగా ఉంది.

**ఊరియ క్రమబద్ధీకరణ అవసరం:**

ప్రతి రైతు పంట ఎకరాల ఆధారంగా ఎంత ఊరియ కావాలో లెక్క వేసి, అదే ఇవ్వాలి. ఎవరైనా ఎక్కువగా తీసుకోవడం, దాచిపెట్టడం ఆగిపోవాలి. డిజిటల్ ఆధారిత వౌచర్ వ్యవస్థ అవసరం.

**ఊరియ ప్రత్యామ్నాయాలు:**

సేంద్రియ ఎరువులు, జైవ ఎరువులు వాడితే రసాయన ఎరువులపై ఆధారపడాల్సిన అవసరం తక్కువ అవుతుంది. పశువుల పేడ, పచ్చి సారాలు, బయోఫర్టిలైజర్స్ వాడితే భూమి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

**రైతు గొంతు వినిపించాలి:**

రైతు ముక్కుసూటిగా చెబుతున్నాడు "ఊరియ దొరకక మా పంట పాడైతే, మేము బ్రతకాలేము. మేము బ్రతకాలేకపోతే, మీకెవరు అన్నం పెడతారు?" ఇది నిజం. రైతు లేకపోతే మనకు అన్నం ఉండదు. రైతు సమస్యలు రాజకీయ వాగ్దానాలు కాకూడదు: ఎన్నికల సమయంలో రైతు సమస్యలపై పెద్ద వాగ్దానాలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిశాక రైతు వేదన మరిచిపోతారు. రైతు సమస్య పరిష్కారం ఒక శాశ్వత విధానంగా ఉండాలి.

**రైతు గౌరవం:**

ఊరియ కోసం క్యూలో నిలబడి రైతు అవమానపడకూడదు. రైతు గౌరవం కాపాడటం మనందరి బాధ్యత. ఒక పౌరుడిగా, ఒక మానవుడిగా రైతు చెమట విలువను గుర్తించాలి.

**ముగింపు:**

రైతు తిప్పలు పడుతూ ఊరియ కోసం లైన్‌లో నిలబడటం మనందరికీ సిగ్గు చేటు. "రైతు బ్రతకాలి %-% పంట పండాలి" అన్న నినాదం మాటల్లో కాదు, పనుల్లో కనిపించాలి. రైతుకు ఊరియ అందకపోతే మన తినే అన్నం గింజ కూడా దొరకదు. అందుకే రైతు సమస్యలను పరిష్కరించడం ప్రతి ప్రభుత్వపు, ప్రతి పౌరుడి బాధ్యత.ఊరియ కోసం రైతు లైన్‌లో నిలబడి వేదన చెందడం మన దేశానికి నల్లధినం. పంట పండించడం కోసం చెమటోడ్చిన రైతు క్యూలో అవమానపడటం ఒక మహా దురదృష్టం. రైతు సుఖంగా ఉంటేనే దేశం సుఖంగా ఉంటుంది. రైతు సమస్యలు పరిష్కరించడం ఒక ఎన్నికల వాగ్దానం కాకుండా, ప్రతి ప్రభుత్వానికి కర్తవ్యంగా మారాలి.ఊరియ కోసం రైతు తిప్పలు పడటం ఒక జాతీయ సమస్య. పంటకు ఎరువు దొరకకపోవడం అంటే మన భవిష్యత్తు ఆహారం ప్రమాదంలో పడటం. కాబట్టి ఊరియ సరఫరా సక్రమంగా జరగాలి. రైతు బ్రతికితేనే దేశం బ్రతుకుతుంది. రైతు పంట పండిస్తేనే మనకు అన్నం దొరుకుతుంది. రైతు సమస్య పరిష్కారం ఆలస్యం కాకుండా తక్షణమే జరగాలి. వార్త రచయిత జనగాం ప్రసాద్ రావు (పూసూరు) ఫోన్: 76720 82695

# అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్

రాష్ట్ర బిజెపి పార్టీ నాయకులు బి ధారాసింగ్





**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలో బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకి బీసీ ఇండ్లు అందడం లేదని కొప్పునూరు గ్రామపంచాయతి లో తిరిగి తెలుసుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి నిరుపేదల కుటుంబాలకు చెందిన అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వలేదని నిరుపేద కుటుంబాలు అర్హులైన ఇండ్లను ఇంటింటికి తిరిగి వాళ్ళ దీన స్థితి గతులను తెలుసుకున్నారు. వాళ్లు ప్రజల్లో తిరిగినప్పుడు వారికి ఎదురైన సమస్యలు ఇందిరమ్మ ఇల్లు, వృద్ధాప్య పింఛన్లు, రుణమాఫీలు, మొదలగు సమస్యలను ప్రజలు వారితో మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బి ధారాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేది ఇప్పటివరకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పని చేసేవాళ్లకు సంబంధించిన కుటుంబాలకు మాత్రమే వర్తిస్తాయి అని ఆయన అన్నారు.అదే విధంగా ఇంతకుముందున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా పార్టీలకు సంబంధించిన పార్టీ నాయకులకు పనిచేస్తున్నాయని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ కాపీలను అందజేశారని గ్రామ ప్రజలు తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం నాయకులు ఇంటింటికి తిరిగి వారు తెలుసుకొని మీకు మళ్ళీ లిస్ట్ అవుట్ చేసి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికార పార్టీ ఏ పని చేయకపోయినా కేంద్రంతో మాట్లాడి మేము చేయించగలుగుతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్నమల్లయ్య, మండల మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, మండల నాయకులు ఉగ్ర నరసింహ, మేకల చెన్నయ్య, గోపి నాయుడు, సాయి ప్రణీత్, గణేష్ రెడ్డి, మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉపాధ్యాయ ఉత్తమ అవార్డు గ్రహీత సుంకరి జగన్ రెడ్డి



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్తాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైన సుంకరి జగనరెడ్డి క్షలెక్టర్ రాహుల్ శర్మ డిఇఓ ఎం రాజేందర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు సుంకరి జగన్ రెడ్డి కి అందించడం జరిగింది. మండలాలలో అనేక విద్యార్థులకు 20 సంవత్సరాల నుండి విద్యా సేవలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుటలో తన వైవిద్యమైన భోధన లో అనేక మంది విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఫ్రొబెల్ స్కూల్ పాఠశాలలో భోదించుచున్న ఉపాధ్యాయ, ఉపాధ్యానిలను విద్యర్థిని విద్యార్థులు సన్మానిచ్చారు.

# ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**అక్షర విజేత గజ్వేల్:** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకొని శనివారం రోజు జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ,నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# జమలాపురం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.శనివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు స్వామివారి అమ్మవార్లను ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శనం కల్పించారు. ప్రధమంగా పంచామృతాలతో సర్వాంగ అభిషేకం నిర్వహించి స్వామివారికి అమ్మవార్లకు నిత్య కళ్యాణం కనులు విందుగా జరిపించారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,వేద పండితులు విజయ్ కృష్ణ, సాయి అఖిలేష్, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, వంశీ, ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కొత్రేపల్లి వినాయక లడ్డూ వేలం 116111వేలు

## వినాయక లడ్డును కైవసం చేసుకున్న శంకరి యాదగిరి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి తన్నోదంతిః ప్రచోదయాత్. 11 రోజుల పాటు భక్తులు భక్తి ప్రపత్తులతో నిత్య పూజలు నిర్వహించారు. గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజిస్తే విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నిత్య నూతన నైవేద్యంతో విఘ్నేశ్వరునికి అర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల గణనాథులన్నీ గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాయి. కొత్రేపల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకుని లడ్డూ వేలం పాటలో శంకరి యాదగిరి పాల్గొని 1లక్ష 16 వేల 111రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాటలో దక్కించుకున్న లడ్డును కుటుంబ సభ్యులకు ఇరుగుపొరుగు వారికి బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పంపిణీ చేస్తారు. మిగిలిన ప్రసాదాన్ని పంటచేలలో చల్లితే పంట దిగుబడులు అధికంగా వస్తాయని ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో పలుగుట్ట కృష్ణ, మంగళి శేఖర్, పద్మా రెడ్డి, బి నర్సింలు, గడ్డమీద రాజు ,చింతకింది సురేష్, బక్క జయేందర్, భాస్కర్ రెడ్డి, భరత్ రెడ్డి, బక్క వినోద్, శంకరి యాదగిరి కాలనీవాసులు ప్రజలు భక్తులు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వజ్రమ్మ చిత్ర పటానికి ఘన నివాళి



## మాజీ మంత్రి హరీష్ రావు

**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీసి చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు శనివారం రోజు జగదేవపూర్ మండల పరిధిలోని దౌలపూర్ లోని ప్రతాప్ రెడ్డి స్వగృహానికి చేరుకొని వజ్రమ్మ చిత్ర పటానికి నివాళు లు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ , ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# ఏడుపాయలలో వైభవంగా శ్రీ వనదుర్గాభవానీ మాత పల్లఖీ సేవ







**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో పవిత్ర పౌర్ణమి సందర్భంగా శనివారం రాత్రి వనదుర్గాభవాని మాత అమ్మవారి పల్లఖీ సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి అమ్మవారలకు ఆలయ అర్చకులు విశేష పూజలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పౌర్ణమి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారికి పట్టువస్త్రాలు ను సమర్పించి, అర్చకులు అమ్మవారి ని అత్యంత సుందరంగా అలంకరించి మెడలో హారాలను వేసి పల్లకిలో ప్రతిష్టించారు. అనంతరం అమ్మ వారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లఖీని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తుల జయ జయధ్వానాలు, వేద బ్రాహ్మణ మంత్రోచ్చారణల మధ్య అమ్మ వారి పల్లఖీ సేవ ప్రారంభం కాగా ఆలయ సిబ్బంది, భక్తులు పల్లఖీ ని మోస్తూ, సేవలో పాల్గొంటూ వన దుర్గాదేవి ఉత్సవమూర్తి అమ్మవారిని మాడవీధులలో దివిటీల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ రాజగోపురం నుండి అమ్మ వారిని మాడ వీధుల్లో పల్లఖీ సేవను భక్తుల జయ జయ ద్వానాల మధ్య వన దుర్గమ్మకు జై.. జై..అంటూ భక్తులు పిక్కటిల్లేలా భక్తి తన్మయంతో నినదించారు. పల్లఖీ సేవలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ చంద్రశేఖర్, సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్యామ్ రాజ్,ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, రవికుమార్, బ్రహ్మచారి, ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థివ శర్మ, మురళీధర్ చారీ, రాజశేఖర్, రామారావు,పవన్, నాగరాజు శర్మ ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున హాజరై పల్లకీసేవలో పాల్గొన్నారు.

# వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర లో ఘర్షణ

## పాత కక్షలతో గొడవలు కేసు నమోదు




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలో తూర్పువాడకు చెందిన ఆదర్శ రైతు సంఘ సభ్యులు 5వ తేదీ శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర నిర్వహిస్తుండగా గతంలో వారి గణేష్ మండలి నుండి విడిపోయి తూర్పువాడలో మరోచోట గణపతి టీం రాయల్ బుల్స్ పేరుతో కొడారి రణధీర్,కొడారి మనోజ్ మరియు మరికొంత మంది కలిసి పెట్టుకున్న వినాయక విగ్రహం మండపం వద్దకు చేరుకోగా పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇరువర్గాలు ఘర్షణ పడి తిట్టుకొని కైలాసపు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొడారి రణధీర్,కొడారి మనోజ్ మరియు మరికొందరిపై కేసు నమోదు కొడారి రణధీర్,కొడారి మనోజ్ యొక్క తల్లి అయిన కొడారి పవిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కైలాసపు మహేష్, మూదం నాగరాజు మరియు మరికొందరిపై కేసు నమోదు చేసి పై రెండు కేసులలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ ప్రకటనలో తెలిపాడు.

# ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలి

## నిమజ్జన చేయు చెరువుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

## గజ్వేల్ ఏసిపి నర్సింలు



**అక్షర విజేత గజ్వేల్:** వినాయక నిమజ్జనం సందర్భంగా బందోబస్తు నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేసి దిశా నిర్దేశం చేసిన గజ్వేల్ ఏసిపి నర్సింలు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసీపి నర్సింలు మాట్లాడుతూ బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బంది వినాయక శోభయాత్ర మరియు నిమజ్జనం అయ్యేంతవరకు కేటాయించిన ప్రదేశాలను వదిలి వెళ్ళవద్దని సూచించారు. ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు పోలీసుల సలహాలు సూచనలు పాటించి వినాయక శోభాయాత్ర మరియు నిమజ్జనం కార్యక్రమాన్ని శాంతియుతంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తెలిపారు. శోభయాత్ర మరియు నిమజ్జన చేయు చెరువుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, ముత్యం రాజు, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చందాయిపేటలో ఘనంగా గురుపూజోత్సవం

## ముఖ్య అతిథిగా తాజామాజీ సర్పంచ్

## బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్






**అక్షర విజేత మాసాయిపేట :** చేగుంట మండలం చందాయిపేట లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కి సన్మానం ఈరోజు చందాయపేట లో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ , తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం.మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము.ఈరోజు చందాయిపేట పీఎం శ్రీ లో 20 మంది ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని, ఈరోజు సన్మానం పొందిన ఉపాధ్యాయుల మీద ఇంకా గురితరమైన బాధ్యత పెరుగుతుందని ఇంకా భవిష్యత్తులో మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సన్మానం పొందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు శంకర్ ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం కిషన్,విట్టల్ రెడ్డి. నర్సింలు. అజిత. సిద్ధరాములు.శంకర్. వీణ. సలీం. రాములు. గిరిధర్. దామోదర్. సౌజన్య. యాదగిరి. శ్రీనివాస్. బంగారయ్య ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## ఎంఈఓ ప్రతాప్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** క్రీడల్లో గెలుపోటములు సహజమని పాపన్నపేట మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో మూడు రోజులపాటు నిర్వహించిన ఎస్జీఎఫ్ క్రీడా ముగింపు సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఓటమే రేపటి గెలుపు అన్నారు. ఈ క్రీడలలో కబడ్డీలో పాపన్నపేట ప్రథమ స్థానం సాధించగా, కోకోలో కుర్తివాడ ప్రథమ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తోపాటు పీడీలు నరేష్, మహిపాల్, రాజేందర్,రమేష్, ప్రభాకర్, రూపేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం గణనాధుడి పూజ కార్యక్రమాలతో పాటు మండలి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడుతూ ఆ గణనాథుడి కృపాకటాక్షాలతో మహేశ్వరం నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణ గంటి ఆనందం, డైరెక్టర్ పోల్కం బాలయ్య,అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు సంజీవ, ఎస్ రాజు, ఎస్ నరసింహ, పి రవి, ఈ లక్ష్మయ్య, బి మహేందర్, పోశెట్టి , డి ప్రశాంత్, పి విజయ్, డి ప్రవీణ్, బి పవన్, పి గణేష్, డి బాలరాజ్, పి ప్రవీణ్, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ రథసారథి మహేష్ కుమార్ గౌడ్కి అభినందనలు తెలిపిన



**అక్షర విజేత ఖమ్మం:–** మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య పటిష్టమైన నాయకత్వంతో, అకుంఠిత దీక్షాదక్షతలతో, మొక్కవోని పట్టుదలతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథసారథిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న ప్రజా నాయకుడు, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగినది హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు,చాకలి యాదయ్య మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న వెంకట్రాం రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** జగదేవపూర్ మండలంలోని గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయులు గా చిలుకూరి వెంకట్రాం రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట టీ టీ సి భవన్ లో జిల్లా కలెక్టర్ కె.హైమావతి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. చిలుకూరి వెంకట్రాం రెడ్డి 27 సం " రాలుగా ఎన్నో పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. అనేకమంది విద్యార్థులను తన బోధన ద్వారా విద్యావంతులుగా తీర్చిదిద్దారని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారి మాధవరెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. విద్యార్థులకు సరైన విద్య అందించడమే నా లక్ష్యం అని పేర్కొన్నారు.

# శివార్ వెంకటాపూర్ ఉపాధ్యాయుడు సిహెచ్ మధు కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్



**అక్షర విజేత గజ్వేల్ :** ఉపాధ్యాయ దినోత్సవం లో భాగంగా జిల్లా కేంద్రంలో ని టిటిసి భవన్ లో జిల్లా కలెక్టర్ హైమావతి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న సిహెచ్ మధును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.ఇందులో భాగంగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పిఆర్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ, పిఆర్ టియు మర్కూక్ మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సింహులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుకుశుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలాపూర్ లడ్డు వేలంపాట, శోభ యాత్రలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి








**అక్షర విజేత మహేశ్వరం :** బాలాపూర్ గణేష్ మహేశ్వరం నియోజకవర్గము పరిధి లో ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ లడ్డు వేలం కార్యక్రమానికి నిమజ్జన శోభాయాత్ర మహెూత్సవములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకుంటున్న తరుణంలో భక్తులు కరతాళ ధ్వనులతో జై జై గణేశా బై బై గణేశా అనే నినాదంతో బాలాపూర్లో మారుమోగిపోయింది. బాలాపూర్ గణేష్ శోభాయాత్ర సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ బాలాపూర్ ఉత్సవ కమిటీ వినాయక ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసి తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలును వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగల అనిత హరినాథ్ రెడ్డి, పాల్గొన్నారు,

## కోదండ రామస్వామి దేవాలయంలోని గణపతి ఘనంగా శోభయాత్ర.!

అన్నదానం నిర్వహించిన గణపతి నిర్వహణ కమిటీ సభ్యులు!!





**అక్షర విజేత, శివంపేట. :** శివంపేట మండల కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు గణపతి విగ్రహం ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో 11 రోజులు వేదమంత్రాలతో పూజారిచే పూజస్ఈలు నిర్వహించారు. శనివారం రాత్రి గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారుల మధ్య శోభయాత్ర ప్రశాంతంగా జరిపించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పబ్బ రమేష్ గుప్తా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు రాజిపేట ఓంకార్, రాజిపేట ప్రశాంత్, దేవన బోయిన గౌతమ్, గొట్టిముక్కల హరికృష్ణ, ఉప్పల శశాంక్, రాజిపేట రాఘవేంద్ర, రుస్తుంపేట గౌతమ్, నితిన్, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ !!



**అక్షర విజేత ,శివంపేట :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం శివంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సంబంధిత లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొత్తం ఎన్ని ఉన్నాయని, అవి ఏ ఏ దశలో ఉన్నాయో అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారంభం కానీ ఇండ్లు ఎన్ని ఉన్నాయని అధికారులను అడగడం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు గాను సంబంధిత పంచాయతీ సెక్రటరీలు ఆలస్యం చేయకుండా వెంట వెంటనే ఫోటో తీసి అప్లోడ్ చేస్తే లబ్ధిదారుల అకౌంట్ లలో వెంటనే డబ్బులు జమ అవుతాయ అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ తహసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో లక్ష్మమ్మ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని లడ్డు వేలం

యువ శక్తి సేవా సమితి బంగారు తల్లి కాలనీ









**అక్షర విజేత రాజేంద్రనగర్ :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గత 10 రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడి శనివారం శివరాంపల్లి గ్రామంలో లడ్డు వేలం నిర్వహించారు. ఈ మేరకు అదే గ్రామానికి చెందిన కుక్కల శ్రీనివాస్, కౌశిక్ వర్ధన్, రవికుమార్, శ్రీ కంట, త్రివేంధర్ రెడ్డి, వేలంపాటలో లడ్డును రూ,40,000 త్రివేంధర్ రెడ్డి, రూ 27,500, కుక్కల శ్రీనివాస్, రూ 15,000, కౌశిక్ వర్ధన్, రవికుమార్, రూ 6,000 శ్రీ కంట, వేలంపాట సభ్యులు పాల్గొని దక్కించుకున్నారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్నేశ్వరుని లడ్డు కైవసం చేసుకున్న వారు వారి కుటుంబ సభ్యులు గణనాథుడు సర్వ విఘ్నానలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు.లడ్డు కైవసం చేసుకున్న వారందరికీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువశక్తి సేవా సమితి, చంద్రశేఖర్, సతీష్, కుక్కల మధుసూదన్, కుక్కల శీను, దేవేందర్,రమేష్,శేఖర్, రాజేష్, చిన్నారెడ్డి, మనీష్, త్రివేంధర్ రెడ్డి, సురేష్ , ప్రశాంత్,శుభం, చందు, బంగారు తల్లి కాలనీ కమిటీ సభ్యులు గాజుల విజయ్ కుమార్, యాదయ్య, నరసింహ, సాగర్ సత్యం, యువశక్తి సేవా సమితి, బంగారు తల్లి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# "వెళ్లి రావయ్యా-మళ్ళీ రావయ్యా"







గణేష్ నిమజ్జనాల సందర్భంగా ఏర్పాటుచేసిన శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తుమ్మల.










**అక్షర విజేత ఖమ్మం:-** గణేష్ నిమజ్జనం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో కాల్వ ఒడ్డు మున్నేరు వాగు దగ్గర నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి మరియు ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద కూడా భారీ ఎత్తున నిమజ్జనం కార్యక్రమం జరుగుతోంది అక్కడ ఉన్నటువంటి పరిస్థితిని స్వయంగా తెలుసుకోటానికి కలెక్టర్ కమిషనర్, మేయర్, ఏసిపి కార్పొరేటర్ కమర్తపు మురళి మరియు సేవాదళ్ టీం సభ్యులు ఉదయం నుంచి చేరుకొని పర్యవేక్షించారు దీంట్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పాల్గొన్నారు.మరియు ఆర్టిఏ నెంబర్ గజ్జ లి వెంకన్న పాల్గొన్నారు మరియు సేవాదళ్ టీం సభ్యులు బడే మియా, జానీ, బర్రెల బాబురావు, నవీన్ తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని దగ్గరుండి విజయవంతం చేయడం జరిగింది. దీంట్లో భాగంగా పోలీస్ సిబ్బంది ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు గజ ఈతగాళ్లు భారీ క్రేన్లు మరియు అధికార యంత్రాంగం అంతా పర్యవేక్షిస్తూ ఉన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి చిగుర్లు











### పెట్టుబడిదారి సమాజానికి చివరిరోజులు
### మోడీ అంతటి వ్యతిరేకే ఎర్రజెండాకు దండాలు
### ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోతున్న అమెరికా
### ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్‌కు నివాళులు
### సంతాప సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్ళీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటందురదృష్టకరమన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. మనమంతా కలిసి అమెరికాను ఎదుర్కోవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రధాని పుతిన్‌తో కలిసి ఫ్రంట్ ఏర్పాటుకు సిద్ధపడటమే కమ్యూనిస్టు ఉద్యమానికి మంచిరోజులు వచ్చాయనేందుకు నిదర్శనమన్నారు. జాతీయోద్యమం గురించి రమేష్ గొప్పగా పాఠం చెప్పేవాడని, జాతీయోద్యమం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని వివరించాడని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోపిడీ చేస్తుంటే 200 ఏళ్ల పాటు భారతీయులు పోరాడారని, ఆ పోరాటాన్ని తన గొంతుతో శ్రావ్యంగా వినిపించేవాడు రమేశన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడి, ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోయే స్థితి వచ్చిందన్నారు. ఇదీ కమ్యూనిస్టులు చెప్పేమాట కాదు...ప్రపంచ పెట్టుబడిదారులు కూడా అంగీకరిస్తున్న విషయమన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరఫున హృదయపూర్వక నివాళు లర్పించారు. నర్రా రమేశ్‌లో గొప్ప కమ్యూనిస్టు లక్షణాలు నర్రా రమేశ్ మరణం చాలా బాధాకరమన్నాని, అతని శక్తిసామర్థ్యాలు ప్రత్యేకమైనవని తమ్మినేని తెలిపారు. మాట్లాడటం, ప్రజల్లోకెళ్లటం...సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం, స్నేహబంధాలు ఏర్పరుచుకోవటం రమేశ్‌కున్న గొప్ప లక్షణాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రమేశ్‌కున్న సామర్థ్యాలను బట్టి చూస్తే జిల్లా నాయకుల్లో ఏ ఒక్కరికన్నా తక్కువ కాదన్నారు. నిర్మాణ సామర్థ్యం, దక్షత, సైద్ధాంతిక స్పష్టత ఉన్న కామ్రేడన్నారు. ఆస్థాయి ఆలోచనలు కలిగిన వారు కూడా కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఇతర కష్టాలు, ఆరోగ్య పరిస్థితుల వల్లనో పరిమితులు పెట్టుకుంటారు. కానీ ఇవేవీ కారణాలు కాకుండానే రమేష్ తనకు తానే పరిమితి విధించుకున్నారని, ఆ సామర్థ్యాలను పార్టీకి వినియోగించకుండా దూరమయ్యారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ముఖ్యమైన రెండు లక్షణాలను గమనిస్తున్నామని, కొద్దిమంది పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాన్ని అర్థం చేసుకొని నమ్మి, తుదికంటా పార్టీకి కట్టుబడి పనిచేస్తారని, సిద్ధాంతం పట్ల విశ్వాసం కలిగి ఉంటారన్నారు. కానీ వారిలో ఎక్కువమందికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటం కష్టమనీ, అదీ వాళ్లలోపమని కాదు, వాళ్లు పెరిగిన తీరు, ప్రజలతో కలిసిపోయే టాలెంట్, ప్రజల నాడిని అర్థం చేసుకొనే స్వభావంలో పరిమితులు ఉండొచ్చుఅన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిజాన్ని అర్థం చేసుకోవటం వేరు...దానికి అతీతంగా ఇవ్వాళ ఉన్న సమాజం అవసరాలను అర్థం చేసుకొని ప్రజలతో కలిసిపోవటం వేరన్నారు. ఇవి రెండూ మిక్స్‌కానప్పుడు ప్రజానాయకులు కాలేరరని, పార్టీ నాయకులు మాత్రమే కాగలుగుతారన్నారు. ప్రజల్లో రాణింపు తెచ్చుకోవటంలో వీరిలో పరిమితులు ఉంటాయన్నారు. రెండో రకం చాలా పాపులర్‌గా ఉంటారు...ప్రజలను సూదంటిరాయిలా ఆకర్షిస్తారు...కానీ సిద్ధాంతాలు శూన్యంగా ఉంటాయన్నారు. ఇలాంటి వాళ్లు చాలా స్పీడ్‌గా పెరుగుతారు...కానీ ఎన్నాళ్లు ఉంటారో...ఎప్పుడు బయటకు పోతారో తెలియదన్నారు. ఆ రకమైన అనుభావాలు కూడా చాలా ఉన్నాయని, ఇవి రెండు లక్షణాలు కూడా ఒకే మనిషిలో ఉండటమనేది చాలా అరుదన్నారు. ఈ రెండు లక్షణాలు ఉన్న ఆదర్శకమ్యూనిస్టు కామ్రేడ్ నర్రా రమేశ్ అని వివరించారు. వ్యక్తిత్వ విషయాల్లో ఒకటి, అర లోపాలు చూపి దానిని బట్టి అంచనా వేయటమనేది కరెక్ట్ కాదన్నారు. మనిషి జీవితంలో అనేక కోణాలు ఉంటాయని, కానీ ప్రజలకు సంబంధించి ఏ ఆశయం కోసమైతే అంకితమయ్యామో దానిని పాటించటం..ముందుకు తీసుకుపోవటంలో రమేశ్ నిర్వహించిన ప్రాత అనేకముందన్నారు. 58 ఏళ్ల వయసులో సుమారు 40-45 ఏళ్లపాటు అదే ఆశయానికి కట్టుబడి ఉండటం, వేరే స్వార్థం లేకుండాఉండటం...అనారోగ్యంలోనూ పార్టీ గురించి ఆలోచించటం నర్రా రమేశ్‌లో ఉన్న ఉత్తమ కమ్యూనిస్టు లక్షణమని తెలిపారు. కుటుంబం ఇబ్బందులపాల్కైనా పార్టీ ఇబ్బందుల పాలుకాకూడదు అనే ఆలోచన చేసిన వారే గొప్ప కమ్యూనిస్టన్నారు. దురదృష్టవశాత్తు ఆయన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించే ఆలోచన తను చేయలేకపోయాడన్నారు. ఆయన ఆలోచనను తీర్చిదిద్ది, లోపాలను అధిగమించే విషయంలో మేము కూడా సరైన కృషి చేయలేదేమో..! అనిపిస్తోందని తమ్మినేని ఆవేదన చెందారు. రమేశ్ నుంచి పట్టుదలను అంకితభావాన్ని మనం నేర్చుకోవాల్సి ఉందన్నారు. కష్టసమయంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో నర్రా రమేశ్ కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. పార్టీ అవసరాలు ఎక్కడున్నాయంటే అక్కడికెళ్లి పనిచేశాడని గుర్తు చేశారు. చిన్న వయస్సులోనే వామపక్ష భావాల వైపు వచ్చిన నర్రా రమేశ్ ఖమ్మం నగర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఎదల ఇండ్ల స్థలాలు, మంచినీటి సమస్యపై కౌన్సిలర్‌గా గళమెత్తారన్నారు. ర్యాలీగా నర్రా రమేశ్ అంతిమయాత్ర నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బురహాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సంతాప సభలో ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, ప్రముఖ రచయిత మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహేశ్వరం మండలం మంకాల గ్రామానికి చెందిన బరిగెల నర్సింగరావు వయసు 27, రావిరాల వద్ద ఉన్న వండర్ల లో పనిచేస్తున్నారు. శుక్రవారం తన రోజువారి పనులు ముగించుకొని వెళ్తున్న సమయంలో సుమారు రాత్రి 8:20 గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అతని తలపై, చాతికి బలమైన గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే చనిపోయాడని మృతుడి భార్య బరిగల ప్రేమలతకు ఆ దారిన వెళ్తున్న వారు సమాచారం ఇవ్వడంతో ఆమె ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మూడవసారి గణనాథుడి లడ్డు కైవసం చేసుకున్న బీర్ల పాండు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలో శుక్రవారం సాయంత్ర వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం 20 సంవత్సరాల నుంచి కురుమ సంఘం నిర్వహించడం జరిగింది... అన్నదాత సుఖీభవ సాయంత్రం ఊరేగింపు (నిమర్జనం) కార్యక్రమంలో లడ్డూ వేలంపాటలో 41.000 వేల రూపాయలు బిర్లా పాండు, (లడ్డు) మూడవ సారి) కైవసం చేసుకున్నాడు, వారికి, వారి కుటుంబానికి విఘ్నేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఉండాలని కోరుతూ ఆ గణనాధుని వేడుకుంటూ.కురుమ సంఘం సొసైటీ అధ్యక్షులు మల్ల శ్రీశైలం,కురుమ సంఘం కమిటీ సభ్యులు మాజీ 5వ వార్డు మెంబర్ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల మమత భాస్కర్,ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ పెద్దలు మహేశ్వరం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి కరన్ కోట్ నందీశ్వర్,సిహెచ్ యాదయ్య శాలువాతో సత్కరించి సన్మానించారు, ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ,శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగినది కమిటీ సభ్యులు కడల హేమంత్, బీర్ల శివ, సంబ శ్రీశైలం, మల్గా మహేందర్, పెంటలమహేందర్ బీర్ల మధు, మల్గా శ్రీకాంత్, తదితరులు మరియు కుల పెద్దలు, గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం

# జిల్లాలో సమృద్ధిగా ఆయిల్ ఫామ్ తోటల సాగును పెంచాలి...

## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉంది.

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు షేక్ యాస్మిన్ భాషా



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండలం చిన్న గొట్టుముక్కల గ్రామంలో . నరసింహారావు రైతు పొలంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉద్యాన శాఖ సంచాలకులు శ్రీమతి షేక్ యాస్మిన్ భాషా, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సమృద్ధిగా చేపట్టాలని, ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం లభిస్తుందని రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు శ్రీమతి షేక్ యాస్మిన్ భాషా తెలిపారు.శనివారం శివంపేట మండలం చిన్నగొట్టిముక్కల గ్రామంలో నరసింహారావు పొలంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ , జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ , రెవెన్యూ డివిజన్ అధికారి మైపాల్ రెడ్డి ,శివంపేట్ వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ మరియు ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు రాష్ట్ర ఉద్యానవన సంచాలకులు యాస్మిన్ భాషా పాల్గొని మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి రాష్ట్ర ఉద్యాన సంచాలకులు మాట్లాడుతూ, రైతులందరూ డిమాండ్ ఉన్న పంటలపై మొగ్గు చూపాలని, అందులో ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేనివిధంగా చట్టం ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉందని. ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూలంగా వుందని (ఆయిల్ పామ్ పరిశోదన స్థానం, పెదవేగి శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి దృవీకరించగా, 2023-24 సంవత్సరం నుండి జిల్లాలో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడును అని తెలిపారు. రైతులకు పంట దిగుబడితో అధిక లాభాలను చేకూర్చే ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణం పెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు పై సందేహాలను నివృత్తి పరిచేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుతో రాణిస్తున్న రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడును . ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చును అని అన్నారు. ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 19,108/-. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 1,50,000/- ఆదాయం వచ్చును. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,20,000/- పొందవచ్చు. అని తెలిపారు. రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 కిలోమీటర్ లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబందనల ప్రకారం 14 రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, వరికిప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని దొంగల, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని . మెదక్ జిల్లాలో 2023-24 సంవత్సరంలో 78 మంది రైతులు 336 ఎకరాలలో, 2024-25 సంవత్సరం లో 152 రైతులచే 533 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేపట్టడం జరిగినది. ఈ సంవత్సరం అనగా 2025-26 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినది. ఇప్పటివరకు 2008 ఎకరాలకి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, అందులోనుండి 388 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెట్టడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ పెట్టిన 5 సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు. అని వివరించారు.

# తెలంగాణ జాగృతిలోకి చేరికలు

## బీసీ నినాదంతో కవిత రాజకీయం

## బీసీ రిజర్వేషన్ల పై కవిత కసరత్తు






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ జాగృతిలోకి చేరికల పర్వం మొదలైంది. బీసీ వాదాన్ని తెరమీదికి తీసుకువచ్చేందుకు కవిత కసరత్తు చేస్తున్నట్లు ఈ చేరికలు చెబుతున్నాయి. బీసీల కోసం గతంలో కవిత చేసిన పోరాటాలు తాజాగా ఈ చేరికలతో తెలంగాణలో బీసీ వాదం రిజర్వేషన్ల కోసం పోరు చేసేందుకు కవిత కసరత్తు చేస్తున్నట్లు అర్థమవుతుంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ను హక్కుల చేర్చుకునేందుకు కవిత పావులు కదుపుతున్నట్లు సమాచారం. అందులో భాగంగానే పలువురు బీసీ నాయకులు కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2001 నుంచి కేసీఆర్ వెంట తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచిన జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం సురేందర్ తమ అనుచరుల తో కలిసి జాగృతిలో చేరారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కల్వకుంట్ల కవిత చేస్తున్న కృషిని గుర్తించి తాము జాగృతిలో చేరుతున్నామని వారు ప్రకటించారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని వారు స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషపన్, కవిత కసరత్తు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పలువురు బీసీ సంఘాల నాయకులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాల యంలో వివిధ బీసీ సంఘాల నాయకులతో ఆమె సమాలోచనలు జరిపారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయకుండానే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ఉందని, అదే జరిగితే ఈ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి, బీసీ సమాజం ఒత్తిడికి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ,కౌన్సిల్ లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లులు పాస్ చేసిందే తప్ప వాటికి రాష్ట్రపతి ఆమోదం కోసం చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షం తీసుకెళ్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్ లో ఉండగానే రాష్ట్ర కేబినెట్ రిజర్వేషన్ల పెంపునకు చట్ట సవరణ చేస్తున్నట్టుగా ప్రకటించి ఆ ప్రతిపాదనలు గవర్నర్ కు పంపిందన్నారు. అటు కేంద్రం, ఇటు గవర్నర్ ను కలిసి రిజర్వేషన్లు సాధించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కనీస ప్రయత్నాలు చేయలేదన్నారు. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను, కేంద్రం, కేబినెట్ తీర్మానాన్ని గవర్నర్ తొక్కిపెట్టినా న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నమేది చేయలేదన్నారు.బీసీలను మభ్యపెట్టేందుకు ఇటీవల అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చట్ట సవరణ పేరుతో మళ్లీ మోసపూరిత రాజకీయాలకు తెరతీసిందన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రిజర్వేషన్ల సాధన కోసం బీసీ నాయకులు, వివిధ కులాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి కార్యచరణ ప్రకటిస్తామన్నారు.

# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర నిర్వహణ














## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.


## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గాంధీ చౌక్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించాలని, 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు. గణేష్ శోభా యాత్ర వైభవంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్, మేయర్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఖైరతాబాద్ మహా గణేష్ శోభా యాత్ర ముగిసి గంగమ్మ తల్లి ఒడ్డుకు చేరుకుందని, ప్రస్తుతం ఖమ్మం నగరంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. గణేష్ దయవల్ల రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పంటలు బాగుండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే శక్తి ఆ గణనాథుడు ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు.ఖమ్మం జిల్లా పరిపాలన రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా కలెక్టర్ నేతృత్వంలో నడపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి మంచి కార్యక్రమాలు చేసిన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం మున్నేరు నదికి భారీ వరదలు వచ్చి ఖమ్మం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, గణనాథుని దయవల్ల బాగా పని చేసి ప్రాణ నష్టం జరగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వినాయకుడి ఆశీర్వాదంతో నగరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అనేక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలని మంత్రి ఆకాంక్షించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపు కోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణనాథులు నిమజ్జనానికి సిద్ధం అయ్యాయని, మంత్రి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోటు పాట్లను భర్తీ చేశామని అన్నారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులకు సంపూర్ణ సహకారం అందించాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల మీద విఘ్నేశ్వరుని ఆశీర్వాధం ఉండాలని ప్రజలందరికీ సుఖసంతోషాలు అందాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకోల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ కాలేజీ లో టీచర్స్ డే







## అధ్యాపకులకు సన్మానం

## కరస్పాండెంట్ ఉత్తమ్ చంద్

**అక్షర విజేత, తాండూరు :** సమాజంలో విద్యా బుద్ధులు నేర్చుకునే యువత భవిష్యత్తుకు ఉపాధ్యాయుడు. సైలెంట్ హీరో ఉన్నారు. తాండూరు పట్టణం లోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కరస్పాండెంట్ ఉత్తమ్ చంద్ ఆధ్వర్యంలో అధ్యాపకులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. విద్యార్థులను, యువతను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులపై ఉందని అన్నారు. యువతను, వి ద్యార్థులను ఎలా కావాలిస్తే అలా మలిచే శక్తి ఉపాధ్యాయులు, అధ్యాపకులపై ఉంటుందని అన్నారు. అందుకే వారిలో ఉత్తమ భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ పి.చంద్రకళ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూ:లు

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమీక్ష



**అక్షరవిజేత,రాయికల్ :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ శనివారం ఉదయం తన నివాసంలో రాయికల్ పట్టణ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఈ లక్ష్మీ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంతో, ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రాధాన్యత క్రమంలో సిసి రోడ్లు,డ్రైనేజీలు,వరదల సమయంలో పట్టణంలో వరద నీరు నిల్వ కాకుండా ప్రత్యేక డ్రైనేజీల నిర్మాణం,ప్రధాన చౌరస్తాలలో సుందరీకరణ పనులు చేపట్టాలని ఆయన ఆదేశించారు.అలాగే పట్టణంలో పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికల ఆధునీకరణ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి పనులకు కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాయికల్ పట్టణాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల జాబితాలు విడుదల



**అక్షరవిజేత,రాయికల్ :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీల వారీగా ఎంపీటీసీ స్థానాల వారీ ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు శనివారం ప్రకటించబడ్డాయి.ప్రచురించిన జాబితాలపై అభ్యంతరాలు, సలహాలు, సూచనలు స్వీకరించుటకు ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 11.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పార్టీ ప్రతినిధుల సమావేశం జరగనుందని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) తెలిపారు.

# లక్ష్మణ ఫలాన్ని మీరెప్పుడైనా తిన్నారా..? దీన్ని తింటే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో తెలుసా..?



ఈ సీజన్‌లో వచ్చే సీతాఫలాల గురించి అందరికీ తెలిసిందే. ఈ పండ్లను తింటే ఎన్నో లాభాలు పొందవచ్చన్న విషయం కూడా అందరికీ తెలుసు. ఈ పండ్లు ఎంతో తియ్యగా ఉంటాయి. కనుక చాలా మంది వీటిని తినేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అయితే మీకు తెలుసా..? లక్ష్మణ ఫలం కూడా ఉంటుందని. అవును, దీన్నే సోర్‌సోప్ లేదా గువానాబనా అని కూడా పిలుస్తారు. లక్ష్మణ ఫలం కూడా తియ్యని రుచిని కలిగి ఉంటుంది. కానీ కాస్త దోరగా ఉన్న పండ్లను తింటే పులుపుగా అనిపిస్తాయి. లక్ష్మణ ఫలం ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. లక్ష్మణ ఫలాన్ని ఆయుర్వేదంలో ఎంతో కాలం నుంచి ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ పండ్లను తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

### రోగ నిరోధక వ్యవస్థకు..

లక్ష్మణ ఫలంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. లక్ష్మణ ఫలంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, ఆల్కలాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది.

### గుండె ఆరోగ్యానికి..

లక్ష్మణ ఫలంలో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పొటాషియం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. ఈ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గుండె కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు. లక్ష్మణ ఫలంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాల కారణంగా ఈ పండ్లను తింటే శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్య నుంచి బయట పడవచ్చు.

### యాంటీ క్యాన్సర్ గుణాలు..

లక్ష్మణ ఫలాల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. ఈ పండ్లలో ఉండే పలు సమ్మేళనాలు మన శరీరంలో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయని వారు గుర్తించారు. దీనిపై సైంటిస్టులు ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. అందువల్ల క్యాన్సర్‌కు ఈ పండ్లలోని సమ్మేళనాలను చికిత్సగా కూడా ఉపయోగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇలా లక్ష్మణ ఫలాన్ని తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే లక్ష్మణ ఫలాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది ఔషధంగానే ఉపయోగిస్తారు. దీన్ని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గుతాయని, వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని, నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుందని, మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుందని చాలా మంది ఈ పండ్లను తరచూ తింటుంటారు.

# రోజూ తేనెలో బాదంపప్పును నానబెట్టి తిని చూడండి.. జరిగే అద్భుతాలు మీకే తెలుస్తాయి..!



ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే చాలా మంది వివిధ రకాల నట్స్, విత్తనాలను రోజూ తింటుంటారు. ఇక చాలా మంది తినే నట్స్‌లో బాదం పప్పు మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు. బాదంపప్పును నీటిలో నానబెట్టి పొట్టు తీసి తింటుంటారు. బాదంపప్పును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మన శరీరానికి అనేక పోషకాలను ఇది అందిస్తుంది. పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తుంది. అయితే బాదంపప్పును తేనెలో నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బాదంపప్పును కొన్ని గంటల పాటు తేనెలో ఉంచి ఆ తరువాత తినాలి. ఉదయం ఈ పప్పును తేనెలో నానబెడితే సాయంత్రం సమయంలో స్నాక్స్ లాగా తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

తేనెలో నానబెట్టిన బాదంపప్పును తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఫైబర్, విటమిన్ ఇ అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఈ మిశ్రమంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరం అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తినడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు సమతూకంలో లభిస్తాయి. ఇవి రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.

# చెప్పుల్లో సేఫ్టీ ఫీచర్!



ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఇప్పటికీ 'మహిళల భద్రత' గాలిలో దీపమే! దేశంలో రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగించే అంశమే! ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పాఠశాల విద్యార్థులు.. మహిళల భద్రతకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ఒక ప్రత్యేకమైన ఆవిష్కరణ చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎస్‌ఓఎస్ (సేవ్ అవర్ సోల్) సేఫ్టీ ఫీచర్‌తో.. సరికొత్త చెప్పులకు రూపకల్పన చేశారు. ఇవి ఆపదలో ఉన్న ఆడవాళ్లకు అండగా నిలుస్తాయని ఆవిష్కర్తలు అమృత్ తివారీ, కోమల్ జైస్వాల్ అంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ చెప్పుల్లో.. కాలికింద ఎస్‌ఓఎస్ బటన్‌ను ఏర్పాటుచేశారు. ఈ బటన్‌ను ప్రత్యేక యాప్‌ద్వారా ఫోన్‌కు కనెక్ట్ చేస్తారు. మహిళలు తమకు ఏదైనా ఆపద పొంచి ఉన్నట్టు భావిస్తే.. వెంటనే ఈ బటన్‌ను ప్రెస్ చేస్తే చాలు. యాప్‌లో అప్పటికే సేవ్ చేసి ఉన్న కుటుంబసభ్యులు, స్నేహితుల నెంబర్లకు హెచ్చరిక మెసేజ్‌లు వెళ్తాయి. సందేశం అందుకున్నవాళ్లు వెంటనే అప్రమత్తం అవుతారు. అంతేకాదు.. వారు ఉన్న లొకేషన్‌తోపాటు ఆడియోను రికార్డ్ చేసి మరీ పంపిస్తుంది. అలా.. ఆపదలో ఉన్నవారు ఎక్కడ ఉన్నారో? వారి చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇందులో మరో సేఫ్టీ ఫీచర్.. ఈ చెప్పులు 'స్టన్ గన్' మాదిరిగానూ పనిచేస్తాయి. దాడిచేసే వ్యక్తిని అడ్డుకోవడానికి చిన్న విద్యుత్ షాక్‌ను ఇస్తాయన్నమాట. భవిష్యత్తులో.. ఈ చెప్పుల్లో కెమెరాను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు ఆవిష్కర్తలు చెబుతున్నారు. తద్వారా బాధితుల చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో చూడొచ్చు.

# గాజాను స్వాధీనం చేసుకుంటాం

**ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన**



యుద్ధ కల్లోల గాజాను తాము స్వాధీనం చేసుకుని, అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మంగళవారం ఆయన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో చర్చల అనంతరం వైట్‌హౌసలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. "మేం(అమెరికా) గాజాను స్వాధీనం చేసుకుంటాం. అక్కడ ధ్వంసమైన భవనాల వ్యర్థాలను తొలగించాల్సి ఉంది. యుద్ధం కారణంగా పేలకుండా మిగిలిపోయిన బాంబులను నిర్వీర్యం చేయాల్సి ఉంది. ఆ తర్వాత గాజాను ఆర్థికంగా అభివృద్ధి చేస్తాం. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తాం. దాంతో ఆర్థికాభివృద్ధి, కొత్త ఇళ్ల నిర్మాణం జరుగుతుంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటన గాజా చరిత్రను మారుస్తుందని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. ట్రంప్ ప్రకటనపై అరబ్ దేశాలు విముఖత వ్యక్తం చేశాయి. ఇజ్రాయెల్ దాడులకు ముందు వరకు గాజాలో ప్రభుత్వాన్ని నడిపిన హమాస్ కూడా ట్రంప్ ప్రకటనను ఖండించింది. ఈ ప్రతిపాదనకు ఒప్పుకొనేది లేదని, ట్రంప్ గందరగోళాన్ని సృష్టిస్తున్నారని హమాస్ సీనియర్ నేత సమీఅబూ జుహ్రీ వ్యాఖ్యానించారు. అమెరికా దురాక్రమణను అడ్డుకుంటామన్నారు. కాగా, గాజా పునర్నిర్మాణం జరిగే వరకు 2 లక్షల మంది పాలస్తీనీయులను శరణార్థులుగా స్వీకరించాలంటూ ఈజిప్ట్, జోర్డాన్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, అరబ్‌లీగ్, పాలస్తీనా అథారిటీని ట్రంప్ ఇటీవల కోరారు. అయితే.. తమ దేశాల్లో ఉగ్రవాద భయాలు పెరుగుతాయనే ఆందోళనతో ఆయా దేశాలు ట్రంప్ ప్రతిపాదనను తిరస్కరించాయి.

## ఈసారి పరీక్షా పే చర్చ చాలా స్పెషల్.. ప్రధానితో పాటు సద్గురు, దీపికా పదుకొణె, మేరికోమ్.. ఇంకా ఎందరో



పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమం ఫిబ్రవరి 10న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 3.6 కోట్ల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తొలిసారిగా, ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, ఆధ్యాత్మిక గురువు సద్గురు, బాలీవుడ్ నటి దీపికా పదుకొనే, ప్రముఖ క్రీడాకారులు మేరీ కోమ్, అవని లేఖారా బోర్డు పరీక్షల్లో ఒత్తిడిని తగ్గించుకోవడానికి విద్యార్థులకు చిట్కాలు అందజేస్తారు. పరీక్షా పే చర్చా కార్యక్రమం కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ 14 డిసెంబర్ 2024 నుండి ప్రారంభమై 14 జనవరి 2025 వరకు కొనసాగింది. క్రీడా ఛాంపియన్లు మేరీ కోమ్, అవని లేఖారా తమ పట్టుదల, సవాళ్లను అధిగమించిన కథలతో విద్యార్థులకు స్ఫూర్తినిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్రధానమంత్రి మోదీ విద్యార్థులతో ప్రత్యేక సంభాషణ, దీనిలో ఆయన వారి ప్రశ్నలకు సమాధానమిస్తారు. విద్య, జీవిత సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో మార్గదర్శకత్వం చేస్తారు. ఎంపిక చేయబడిన మొత్తం 2,500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. వారి అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడానికి విద్యా మంత్రిత్వ శాఖ నుండి కిట్‌లను అందుకుంటారు.

### ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు

ఆధ్యాత్మిక గురువు సద్గురు
దీపికా పదుకొనే
మేరీ కోమ్
అవని ??లేఖారా
రుజుతా దివేకర్
సోనాలి సబర్వాల్
విక్రాంత్ మాస్సే
భూమి పెడ్నేకర్
సాంకేతిక గురూజీ
రాధికా గుప్తా
విద్యార్థులు ప్రధాని మోదీని అడగగల 5 ప్రశ్నలు

తల్లిదండ్రుల అంచనాల కారణంగా చాలా మంది విద్యార్థులు ఒక నిర్దిష్ట స్ట్రీమ్ లేదా కెరీర్‌ను ఎంచుకోవలసి వస్తుంది. తల్లిదండ్రులను నిరాశపరచకుండా మన ఆసక్తులను ఎలా సమర్థవంతంగా వ్యక్తపరచగలం? ఎక్కువసేపు చదువుకునే సమయం, అధిక స్క్రీన్ సమయం తరచుగా బర్న్ అవుట్ అవుతోంది. ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. పరీక్షా కాలంలో విద్యార్థులు తమ శారీరక, మానసిక శ్రేయస్సును కాపాడుకోవడానికి ఏ ఆచరణాత్మక అలవాట్లను అవలంబించాలి? పాఠశాల విద్య, కోచింగ్, స్వీయ అధ్యయనం, వ్యక్తిగత సమయం మధ్య సమతుల్యత విద్యార్థులకు పెద్ద సవాలుగా మారింది. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి, దినచర్యను రూపొందించడానికి కొన్ని ఆచరణాత్మక వ్యూహాలను తెలియజేస్తారా? వైఫల్య భయం తరచుగా విద్యార్థులు సాహసోపేతమైన అడుగులు వేయకుండా నిరోధిస్తుంది. ఈ భయాన్ని అధిగమించి, నమ్మకంగా, రిస్క్ తీసుకునే మనస్తత్వాన్ని ఎలా పెంపొందించుకోవచ్చు? ప్రతి విద్యార్థి తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచినప్పటికీ, అత్యధిక మార్కులు సాధించలేరు. విద్యార్థులు తమ ఫలితాలను సునాయాసంగా అంగీకరించడం, భవిష్యత్తు సవాళ్లను తట్టుకునే శక్తిని ఎలా పెంపొందించుకోవచ్చు?

# బాల్యంలోకి తొంగిచూద్దామా!



కార్పొరేట్ ప్రపంచంలో 'పని ఒత్తిడి' కామన్ అయిపోయింది. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో.. 'కిడల్టింగ్' వారికి భరోసా ఇస్తున్నది. పాశ్చాత్య దేశాల్లో ఎప్పటినుంచో ఉన్న ఈ ట్రెండ్.. మన దగ్గర ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్నది. పెద్దవాళ్లను బాల్యంలోకి తీసుకెళ్లే ఈ నయా ట్రెండ్ సంగతులివి.. పార్క్‌లో వాకింగ్ చేస్తున్నప్పుడు.. పిల్లల ప్లేగ్రౌండ్‌లో ఒకరిద్దరు పెద్దవాళ్లు కనిపిస్తుంటారు. ఊయల ఊగుతూ.. ట్యూస్లెడింగ్‌పై నుంచి జారుతూ.. పిల్లల్లో చిన్నపిల్లల్లా కలిసిపోయి.. ఆడుకుంటూ ఉంటారు. ఆ క్షణం.. తమకున్న అన్ని టెన్షన్లనూ పక్కన పెట్టేస్తారు. మనస్తత్వ నిపుణులు చెబుతున్న 'కిడల్టింగ్ ట్రెండ్' అదే! పిల్లలతో కలిసి సైకిల్ తొక్కడం, బొమ్మలు గీయడం, క్యారమ్స్ ఆడటం, లెగోస్‌తో బొమ్మలు చేయడం.. ఇలాంటి చిన్ననాటి ఆటలు, పెద్దవాళ్ల గతాన్ని తవ్వితీస్తాయి. తాము స్వేచ్ఛగా, ఆనందంగా గడిపిన సమయంలోకి తీసుకెళ్తాయి. బాల్య జ్ఞాపకాల్ని తట్టిలేపుతాయి. ముఖ్యంగా నెలవారీ టార్గెట్‌లు, ఆడిట్ లాంటి ఒత్తిడిని పెంచే పనులు ఉన్నప్పుడు.. 'కిడల్టింగ్' ఉపశమనం ఇస్తుందని మానసిక నిపుణులు అంటున్నారు. వాకింగ్ తర్వాత కాసేపు పార్కులోనే ఆడుకోవడం, బోర్డ్ గేమ్‌లలో మునిగిపోవడం వంటి ఏ రకమైన చర్య అయినా.. మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంది. అంతేకాకుండా.. చిన్నపిల్లల్లా ఆనందించడం వల్ల వారిలో 'నోస్టాల్జియా' భావాలు పెరుగుతాయి. ఇవి గతానికి-వర్తమానానికి మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరుస్తాయి. బాధలో ఉన్నవారికి ఓదార్పునిస్తాయి. భరోసానిస్తాయి. మానసిక ఆరోగ్యానికీ ఎంతో మేలుచేస్తాయి. కిడల్టింగ్.. శరీరంలో డోపమైన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది.. మనిషిలో ఒత్తిడి, విచారం, కోపం, ఆందోళనను తగ్గిస్తుందట.

### సంస్థల ప్రోత్సాహం కూడా..


కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా పెద్దవాళ్లను కిడల్టింగ్ దిశగా ప్రోత్సహిస్తున్నాయి. అమెరికాలో టాయ్ అసోసియేషన్ ఓ సర్వే నిర్వహించింది. అక్కడ పిల్లల బొమ్మలు, ఆట వస్తువులను కొనుగోలు చేసిన 2,000 మంది తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించింది. వారిలో 58 శాతం మంది.. పిల్లల కోసం కాకుండా, తమ కోసమే బొమ్మలు, ఆట వస్తువులు కొనుగోలు చేశారని నివేదించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దలు ఆడుకునేలా 'బల్లీ బాలర్సన్' కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిని ప్రతినెలా వేలాదిమంది సందర్శిస్తున్నారు కూడా! మరెందుకు ఆలస్యం.. ఆఫీస్, ఆర్థిక, కుటుంబ సమస్యలన్నీ మరిచిపోండి. రోజులో కొంత సమయమైనా చిన్నపిల్లల్లా గడపండి. మళ్లీ బాల్యంలోకి వెళ్లండి.. ఒత్తిడిని జయించండి.

# ఆగాఖాన్ కన్నుమూత

**సంతాపం ప్రకటించిన ప్రధాని మోదీ, రాహుల్‌గాంధీ**

**నేటి సంక్షుభిత ప్రపంచంలో ఆగాఖాన్ శాంతి, కరుణ, సహనానికి ప్రతిరూపం: ఐరాస ప్రధాన కార్యదర్శి**

**ఆరోగ్యం, గృహ నిర్మాణం, విద్యారంగాల్లో 30కి పైగా దేశాల్లో ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ సేవలు**



ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు 'హిజ్ హైనెస్ ప్రిన్స్' కరీం అల్ హుస్సేనీ ఆగాఖాన్-4(88) పోర్చుగల్‌లోని లిస్బన్‌లో మంగళవారం మృతి చెందారు. స్విట్జర్లాండ్‌లో 1936 డిసెంబరు 13న జన్మించిన ఆగాఖాన్-4ని విద్యార్థిగా ఉండగా 20ఏళ్లకే ఆయన తాత(ఆగాఖాన్-3) తన వారసుడిగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్మాయిలీ ముస్లింల 49వ ఆధ్యాత్మిక గురువుగా ప్రకటించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదివిన ఆగాఖాన్-4 పెద్ద వ్యాపారవేత్తగా, దాతగా పేరుంది. సుదీర్ఘకాలం ఫ్రాన్స్‌లో జీవించిన ఆయన గత కొన్నేళ్లుగా పోర్చుగల్‌లో ఉంటున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. ఆయన మృతికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్మాయిలీ ముస్లింలు సంతాపం పాటించారు. నేటి ప్రపంచంలో ఆగాఖాన్ శాంతి, సహనం, కరుణకు ప్రతిరూపమని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన మంచి స్నేహితుడు, కారుణ్యశీలి అని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కొనియాడారు. కాగా 1957 జూలైలో ఇంగ్లండు రాణి ఎలిజబెత్ ఆయనకు 'హిజ్ హైనెస్' గౌరవాన్ని ప్రకటించారు. మన దేశం 2015లో పద్మవిభూషణ్ అవార్డు ప్రదానం చేసింది. ఆయన స్థాపించిన 'ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్'అనే సేవా సంస్థ పేదల ఆరోగ్యం, గృహ నిర్మాణం, విద్య, గ్రామీణ ప్రాంతాల ప్రగతికి 30కి పైగా దేశాల్లో పనిచేస్తోంది. దీని వార్షిక బడ్జెట్ ఒక బిలియన్ అమెరికన్ డాలర్లు. ఆయన పేరిట బంగ్లాదేశ్, తజకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ వంటి పలు దేశాల్లో పేదల కోసం ఆస్పత్రులు నిర్మించారు. ఇస్మాయిలీ ముస్లింలు భారత్‌తోపాటు తూర్పు ఆఫ్రికా, మధ్య, దక్షిణ ఆసియా, పశ్చిమాసియా దేశాల్లో ఉన్నారు. కాగా ఆయన మృతికి ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం ప్రకటించారు. ఆయన చేసిన కృషి పలువురికి స్ఫూర్తిగా నిలుస్తుందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ.. ఆగాఖాన్ మృతికి విచారం వ్యక్తం చేశారు. కాగా ఆగాఖాన్-4 హైదరాబాద్ నగరాన్ని పలుమార్లు సందర్శించారు. కుతుబ్ షాహీల సమాధుల పునరుద్ధరణకు ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ద్వారా 2013లో చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌లో పలు వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఆయన మృతికి సీఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు.

### నూతన ఆగాఖాన్‌గా రహీం అల్-హుస్సేనీ

కొత్త ఆగాఖాన్‌గా రహీం అల్-హుస్సేనీని నియమించారు. ఆగాఖాన్-4 కోరిక మేరకు ఆయన కుమారుడు రహీంను ఆగాఖాన్-5గా నియమిస్తూ ప్రకటన వెలువడింది. షియా ఇస్మాయిలీ ముస్లిం ఇమామ్‌ల పరంపరలో 50వ వారసుడు రహీం హుస్సేనీ.

# ఢిల్లీ పీఠం కమలానిదే!

**హస్తినలో ముగిసిన పోలింగ్.. 60.10% నమోదు**

**బీజేపీకి జైకొట్టిన పలు సర్వే సంస్థలు**

**కేజ్రీ, అతీషీ, సిసోదియా ఓడిపోవచ్చన్న ఎగ్జిట్‌పోల్స్**

**ఆప్‌నకు మొగ్గు చూపిన కేకే, వీ ప్రిసైడ్**

**కాంగ్రెస్ ఖాతా తెరవడం కష్టమే..**

**ఈ నెల 8న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు**

**ఢిల్లీలో బీజేపీకి జైకొట్టిన సర్వే సంస్థలు**


**ఈ నెల 8న ఎన్నికల ఫలితాలు**



ఢిల్లీ పీఠం కమలానిదేనని ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం విజయం సాధించబోతోందని సర్వే సంస్థలు ప్రకటించాయి. ప్రధాన సర్వే సంస్థలన్నీ బీజేపీకి జై కొట్టగా, కేకే, వీ ప్రిసైడ్ సర్వే సంస్థలు ఆప్ మరోసారి గెలుస్తుందని తేల్చాయి. కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం కష్టమేనని తెలిపాయి. ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ మొదటి నుంచే పటిష్ట ప్రణాళికతో ముందుకెళ్లింది. ఆర్ఎసఎస్ శ్రేణులు కూడా వార్డుల వారీగా ప్రచారం నిర్వహించాయి. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తోపాటు ఏపీ సీఎం చంద్రబాబు తదితరులు బీజేపీ తరపున ప్రచారం చేశారు. ఫలితంగా 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయని సర్వే సంస్థలు చెబుతున్నాయి.

### ఆమ్ ఆద్మీ అవకాశాలకు కాంగ్రెస్ గండి..

ఇండియా కూటమిలో కీలక భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎన్నికల్లో వేర్వేరుగా బరిలో నిలిచాయి. ఆప్ కంటే ముందు సుదీర్ఘకాలం ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఆ తర్వాత గడిచిన రెండు ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయింది. ఈసారి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గత రెండు ఎన్నికలతో పోల్చిస్తే కాంగ్రెస్ ఓటు శాతం ఈ సారి పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆప్ ఓట్లను కాంగ్రెస్ చీల్చడం వల్ల బీజేపీ గెలుపు మరింత సులభమైందని విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ ఓటు శాతం పెరిగినప్పటికీ సీట్లు మాత్రం వచ్చే అవకాశం లేదని సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ ద్వారా తెలుస్తోంది. మరోవైపు గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సరిగ్గా అంచనా వేసి దేశవ్యాప్తంగా పేరును సంపాదించుకున్న కేకే సర్వే మాత్రం అందరికంటే భిన్నంగా ఫలితాలను ప్రకటించింది. ఆమ్ ఆద్మీ పార్టీ 44 స్థానాలతో మరోసారి అధికారంలోకి వస్తుందని, బీజేపీ కేవలం 26 స్థానాలకే పరిమితం అవుతుందని తెలిపింది. వీ ప్రిసైడ్ అనే సంస్థ కూడా 46 నుంచి 52 స్థానాలతో మరోసారి ఆప్ అధికారంలోకి వస్తుందని, బీజేపీ 18 నుంచి 23 స్థానాలతో సరిపెట్టుకుంటుందని తెలిపింది. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ముఖ్యమంత్రి అతిషి, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియాల విజయం కష్టమేనని కేకే సహా మరికొన్ని సర్వేలు తెలిపాయి. అసలు ఫలితాలు ఈ నెల 8న వెలువడతాయి. ఢిల్లీ అసెంబ్లీ పరిధిలోని మొత్తం 70 నియోజకవర్గాల్లో బుధవారం ఓటింగ్ జరిగింది. 60.10 శాతం పోలింగ్ నమోదైంది. 699 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రులు ఎస్.జైశంకర్, హర్దీప్ సింగ్ పురి, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి, ఆమ్ ఆద్మీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, సీఈసీ రాజీవ్ కుమార్ సహా మరికొందరు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఢిల్లీకి వచ్చి భారత పౌరసత్వం పొందిన హిందువులు తొలిసారిగా ఓటేశారు.



## భార్యాభర్తల మధ్య ప్రేమను పెంచే వాస్తు చిట్కాలు మీకోసం..!

భార్యాభర్తల పడకగది ఇంటి నైరుతి మూలలో ఉండటం శుభప్రదం. ఇది మనస్తత్వ పరంగా స్థిరత్వాన్ని కలిగిస్తుంది. గదిలో లేత నీలం, పీచ్, పింక్ వంటి రంగులను ఉపయోగించడం శాంతి, ప్రేమను పెంచుతుందని నమ్ముతారు. అలాగే గదిలో గందరగోళం లేకుండా క్రమం తప్పకుండా శుభ్రం చేయడం ఎంతో అవసరం. పూలను అలంకరించడం ద్వారా సౌందర్యం పెరిగి ప్రేమాభిమానాలు మరింత పెరుగుతాయట. మంచం ఉనికి, వాస్తు ప్రకారం ఏర్పాటు.. మంచం గది నైరుతి మూలలో ఉండాలి. మంచం తలుపు ఎదురుగా లేకుండా చూడాలి. తల భాగం దక్షిణం లేదా తూర్పు వైపు ఉండేలా ఏర్పాటు చేయడం మంచిది. ఇది మంచి నిద్రను కలిగించి దంపతుల మధ్య పరస్పర అనుబంధాన్ని పెంచుతుంది. అలాగే మంచం కింద అనవసర వస్తువులు ఉంచకపోవడం ఉత్తమం. గృహ అలంకరణ, పడక గదిలో జతగా ఉండే పక్షుల చిత్రాలు లేదా శృంగార భావాన్ని పెంచే కళాకృతులు ఉంచడం మంచిది. రాధా-కృష్ణుడి విగ్రహాన్ని లేదా పెయింటింగ్‌ను గది నైరుతి మూలలో ఉంచడం అనుకూలంగా ఉంటుంది. విబేధాలు, తగాదాలకు కారణమయ్యే చిత్రాలను గదిలో ఉంచడం మంచిది కాదు. అలాగే గది శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. గదిలో తగినంత వెలుతురు, గాలి ప్రసారం ఉండేలా చూడాలి. మంచి వెంటిలేషన్ ఉండడం వల్ల పాజిటివ్ ఎనర్జీ ప్రవాహం ఉంటుంది. భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం అనే ఐదు మూలకాలను సమతుల్యం చేసేలా గదిని ఉంచడం శ్రేయస్కరం. అలాగే గదిలో స్వచ్ఛమైన గాలి కోసం ఏదైనా చిన్న గ్రీన్ ప్లాంట్ పెట్టడం మంచిది. రోజ్ క్వార్ట్జ్ క్రిస్టల్‌ను పడక గదిలో ఉంచడం శుభప్రదంగా భావిస్తారు. ఇది భార్యాభర్తల మధ్య ప్రేమానురాగాలను పెంచుతుంది. అలాగే దంపతుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది. వాస్తు ప్రకారం రోజ్ క్వార్ట్జ్ ఎమోషనల్ బాండింగ్‌ను ఇంప్రూవ్ చేసి, పాజిటివ్ ఎనర్జీ ప్రవాహాన్ని పెంచుతుందని నమ్ముతారు. కాబట్టి ఈ చిన్న చిన్న మార్పులు చేసుకుంటే సంబంధాల్లో కొత్త అనుభూతిని పొందొచ్చు.

## భారీగా పడిపోయిన ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు..! 52 వారాల కనిష్టానికి చేరిన షేర్ ధర..!



వరుసగా ఐదోరోజు ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు భారీగా పడిపోయాయి. ఉదయం ట్రేడింగ్‌లో బ్యాంక్ షేర్లు 25శాతం తగ్గాయి. ప్రైవేటురంగ బ్యాంక్ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలను గుర్తించిన నేపథ్యంలో షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. మంగళవారం ఉదయం ఇండస్‌ఇండ్ షేర్లు మధ్యాహ్నం 1.45 గంటలకు రూ.226.90 తగ్గి ఒక్కో షేరు ధర రూ.673.60 చేరి.. 52 వారాల కనిష్ఠానికి చేరుకుంది. అదే సమయంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కంపెనీ షేరు రూ.227.70 తగ్గి.. ఒక్కో షేరుకు రూ.673కి చేరింది. సోమవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోకు సంబంధించిన ప్రక్రియల అంతర్గత సమీక్ష సందర్భంగా ఖాతాల బ్యాలెన్స్‌లో కొన్ని వ్యత్యాసాలను గుర్తించినట్లు ఇండస్‌ఇండ్ బ్యాంక్ పేర్కొంది. ముంబయికి చెందిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలను గుర్తించామని అంతర్గత సమీక్షలో పేర్కొంది. దాంతో బ్యాంక్ నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు అంచనా వేసింది. ఇది రూ.1,530 కోట్ల నష్టానికి సమానం అన్నమాట. బ్యాంక్ ప్రకటన షేర్లపై ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే షేర్లు 25శాతం వరకు పతనమయ్యాయి. ఫలితంగా బ్యాంక్ మార్కెట్ విలువ ఏకంగా రూ.14వేల కోట్లు తగ్గింది. గతేడాది డిసెంబర్ నాటికి బ్యాంక్ నికర విలువ రూ.65,102 కోట్లుగా ఉన్నది. సెప్టెంబర్ 2023లో ఆర్‌బీఐ జారీ చేసిన సూచనల మేరకు ఈ సమీక్ష జరిగింది. ఈ విషయాన్ని ఆడిటర్ పరిశీలిస్తుందని.. మార్చి 2025 నాటికి నివేదిక వస్తుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. అయితే, ప్రతికూల ప్రభావాన్ని తట్టుకోగలమని బ్యాంక్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు సోమవారం దాదాపు నాలుగుశాతం పడిపోయాయి.

## నిస్సాన్‌కు సీఈవో మకోటో ఉచిడా రాజీనామా..! కొత్త సీఈవోగా ఆయనే..!



ప్రముఖ జపాన్ కార్ల తయారీ సంస్థ నిస్సాన్ మోటార్ కంపెనీకి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మకోటో ఉచిడా రాజీనామా చేశారు. కంపెనీ ఆర్థిక ఫలితాలు నిరాశజనకంగా ఉండడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉచిడా స్థానంలో ప్రస్తుతం కంపెనీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌గా ఉన్న ఇవాన్ ఎస్పినోసా కొత్త సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారని నిస్సాన్ పేర్కొంది. ఉచిడా కంపెనీ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. నిస్సాన్ జనరల్ షేర్ హోల్డర్ల సమావేశం వరకు పదవిలో కొనసాగుతారు. గత నెలలో హోండా మోటార్ కంపెనీతో జాయింట్ హోల్డింగ్ కంపెనీని ఏర్పాటుకు సంబంధించిన చర్చలను ఉచిడా నిలిపివేశారు. ఈ నిర్ణయం తర్వాత భవిష్యత్ గురించి ఊహాగానాలున్నాయి. జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ కంపెనీలైన హోండా, నిస్సాన్ జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాయి. విలీనానికి తమ వ్యాపారాలను విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు గత ఫిబ్రవరిలో కంపెనీలు ప్రకటించాయి. విలీన చర్చలపై ఇక ముందుకు వెళ్లకూడదని బోర్డులు నిర్ణయించాయని పేర్కొన్నాయి. ఈ క్రమంలో మూడో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒకటి అవతరించబోతోందన్న అంచనాలకు బ్రేక్ పడినట్లయ్యింది. ప్రపంచ వాహన మార్కెట్‌లో పెరిగిన పోటీని తట్టుకునేందుకు మూడు కంపెనీలు ఏకమవ్వాలని భావించామని.. ప్రస్తుత చర్చలు సాగుతున్న తీరు మాత్రం నిస్సాన్ సత్తాను పూర్తి స్థాయిలో రాబట్టలేదని.. నిస్సాన్‌ను హోండా అనుబంధ విభాగంగా మార్చే ప్రతిపాదనకు ఒప్పుకోమని ఉచిడా పేర్కొన్నారు. అయితే, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పరిశోధన ప్రాజెక్టులపై రెండు కంపెనీల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి నిస్సాన్ 80 బిలియన్ యెన్ (సుమారు 540 మిలియన్ డాలర్లు) నష్టాన్ని అంచనా వేసింది. ఇక సీఈవో రాకతో నిస్సాన్ వ్యూహంలో మార్పులు ఉండవచ్చని.. కొత్త నాయకత్వంలో ఆర్థికంగా మెరుగైన పనితీరు కనబరుస్తుందని.. మార్కెట్‌లో తన స్థానం బలోపేతమవుతుందని కంపెనీ అంచనా వేస్తున్నది.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికాలో ఆర్థిక మాంద్యం భయాల మధ్య పెట్టుబడిదారులు భయాందోళనకు గురయ్యారు. అమెరికా మార్కెట్ల పతనం సైతం దేశీయ మార్కెట్లపై భారీ ప్రభావం పడింది. ఈ క్రమంలో మార్కెట్లు ఫ్లాట్‌గా ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 73,743.88 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకున్నాయి. ఈ క్రమంలో ఇంట్రాడేలో 74,195.17 పాయింట్ల గరిష్ఠానికి సెన్సెక్స్ పెరిగింది. చివరలో స్వల్పంగా లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇంట్రాడేలో 73,663.60 కనిష్ఠానికి చేరింది. చివరకు 12.85 పాయింట్లు తగ్గి.. 74,102.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 37.60 పాయింట్ల లాభంతో 22,497.90 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,411 షేర్లు పెరగ్గా.. 2,406 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం పెరిగాయి. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం తగ్గాయి. నిఫ్టీలో ట్రెంట్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, బీపీసీఎల్ అత్యధికంగా లాభపడ్డాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్ గ్రిడ్ కార్ప్, ఎంఅండ్ఎం నష్టపోయాయి. రంగాల్లో మెటల్, రియాల్టీ, టెలికాం, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి 3శాతం వరకు పెరిగాయి. ఆటో, ఐటీ, బ్యాంక్ 0.3 నుంచి 0.7 శాతం వరకు పడిపోయాయి.

## 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరి.. అమెరికా మార్కెట్ కుదేలు



ట్రంప్ ఇచ్చిన షాక్‌తో ఇన్వెస్టర్లు భయపడ్డారు. దీంతో వాళ్లు మార్కెట్ షేర్లను అమ్మేసుకున్నారు. సోమవారం వాల్ స్ట్రీట్‌లో సుమారు నాలుగు ట్రిలియన్ల డాలర్ల నష్టం జరిగింది. యూఎస్ స్టాక్ మార్కెట్ల నుంచి 4 ట్రిలియన్ డాలర్లు ఆవిరైపోయాయి. ట్రంప్ ఆర్థిక విధానాల వల్ల మార్కెట్లు షేక్ అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వాల్ స్ట్రీట్‌కు చెందిన అన్ని ప్రధాన ఇండెక్స్‌లు సోమవారం ట్రేడింగ్‌లో వడిదుడుకులు ఎదుర్కొన్నాయి. డౌ, ఎస్ అండ్ పీ 500, నాక్‌డాక్ మార్కెట్లు .. తీవ్ర వత్తిడికి లోనయ్యాయి. డౌ ఇండెక్స్ ట్రేడింగ్‌లో సుమారు 890 పాయింట్లు తక్కువ వద్ద ముగిసింది. ఇక ఎస్ అండ్ పీ 500.. 2.7 శాతం తక్కువ ట్రేడ్ అయ్యింది. టెకీ కంపెనీలు ఉండే నాస్‌డాక్ 4 శాతం నష్టపోయినట్లు తెలుస్తోంది. నవంబర్‌లో దేశాధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి అమెరికా మార్కెట్లు డౌన్ అవుతూనే వస్తున్నాయి.

# షియోమీ నుంచి 15 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ ఫీచర్లు.. స్పెషిఫికేషన్లు..!




15 ఎ ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ తన షియోమీ 15 సిరీస్ ఫోన్లను మంగళవారం భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఇందులో షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ఫోన్లు ఉన్నాయి. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌పై నడుస్తాయి. లైకా బ్యాక్డ్ రేర్ కెమెరా మాడ్యూల్స్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ కెమెరాలు ఉంటాయి. ఈ ఫోన్లు హైపర్ ఓఎస్ 2.0 స్కిన్‌తో ఆండ్రాయిడ్ 15 పై పని చేస్తాయి. షియోమీ 15 అల్ట్రా ఫోన్‌ను గత ఫిబ్రవరిలో, షియోమీ 15 ప్రోతోపాటు షియోమీ 15 ఫోన్లను గత అక్టోబర్‌లో చైనా మార్కెట్‌లో ఆవిష్కరించింది. షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ధర ఇలా.. షియోమీ 15 అల్ట్రా ఫోన్ 16జీబీ ర్యామ్ విత్ 512జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.1,09,999 పలుకుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డుపై ప్రీ-బుకింగ్స్ నమోదు చేసుకున్న వారికి ఫ్రీ ఫోటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్, రూ.10 వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ లభిస్తుంది. షియోమీ 15 అల్ట్రా ఫోటోగ్రఫీ కిట్ లెజెండ్ ఎడిషన్‌లో యూఎస్బీ టైప్-సీ కెమెరా గ్రిప్, 2000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, డిటాచబుల్ షట్టర్ బటన్ ఉంటాయి. షియోమీ 15 ఫోన్ 12జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 64,999 లకు లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు కార్డులపై ప్రీ-బుకింగ్ చేసుకున్న వారికి రూ.5,000 ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తోపాటు రూ.5,999 విలువైన ఫ్రీ షియోమీ కేర్ ప్లాన్ బెనిఫిట్లు లభిస్తాయి. రెండు ఫోన్లు కూడా ఈ నెల 19 నుంచి ఏప్రిల్ రెండో తేదీ వరకూ ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ నెల 11 నుంచి భారత్ మార్కెట్‌లో లభిస్తాయి. అమెజాన్, షియోమీ ఇండియా ఈ-స్టోర్, సెలెక్టెడ్ రిటైల్ స్టోర్లలో సేల్స్ ప్రారంభం అవుతాయి. షియోమీ 15 ఫోన్ బ్లాక్, గ్రీన్, వైట్ కలర్స్, షియోమీ 15 అల్ట్రా ఫోన్ సిల్వర్ క్రోమ్ కలర్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంటుంది.

### షియోమీ 15 అల్ట్రా.. షియోమీ 15 ఫోన్లలో ఫీచర్లు.. స్పెషిఫికేషన్స్.. !

షియోమీ 15 అల్ట్రా ఫోన్ 6.73- అంగుళాల డబ్ల్యూక్యూహెచ్‌డీం (1,440ఐ3,200 పిక్సెల్స్) క్వాడ్ కర్వ్ ఎల్టీపీఓ అమోలెడ్ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది. గరిష్టంగా 3200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. షియోమీ షీల్డ్ గ్లాస్ 2.0 ప్రొటెక్షన్‌తో వస్తోంది ఫోన్. హెచ్‌డీఆర్10ం, డోల్బీ విజన్‌కు డిస్‌ప్లే మద్దతుగా ఉంటుంది. షియోమీ 15 ఫోన్ 6.36- అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1,200 %ఇ% 2,670 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ అమోలెడ్ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. షియోమీ 15, షియోమీ 15 అల్ట్రా ఫోన్లు క్వాల్‌కామ్ ఒక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌లతో పని చేస్తాయి. షియోమీ 15 అల్ట్రా లైకా బ్యాక్డ్ క్వాడ్ కెమెరా యూనిట్‌తో వస్తోంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ ఎల్‌వైటీ -900 సెన్సర్ విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 50-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ కెమెరా, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 858 టెలిఫోటో కెమెరా విత్ ఓఐఎస్,200-మెగా పిక్సెల్ ఐసోసెల్ హెచ్‌పీ9 పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా విత్ ఓఐఎస్ అండ్ అప్‌టూ 4.3ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. షియోమీ 15 ఫోన్ లైకా ట్యూన్డ్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ ఓఐఎస్ అండ్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ కలిగి ఉంటాయి. రెండు ఫోన్లలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. షియోమీ 15 అల్ట్రా ఫోన్ 90వాట్ల వైర్డ్, 80వాట్ల వైర్‌లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,410 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. షియోమీ 15 ఫోన్ 90వాట్ల వైర్డ్, 50 వాట్ల వైర్‌లెస్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,240 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. సెక్యూరిటీ కోసం ఇన్-డిస్‌ప్లే అల్ట్రా సోనిక్ ఫింగర్ ప్రింట్ సెన్సర్లో వస్తున్నాయి. 5జీ, 4జీ ఎల్‌టీఈ, వై-ఫై 7, బ్లూటూత్, జీపీఎస్, ఎన్‌ఎఫ్‌సీ, యూఎస్బీ 3.2 టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటాయి.

# రూపాయి బెంబేలు



### ఒక్కరోజే 36 పైసలు క్షీణత డాలర్‌తో పోల్చితే 87.31 వద్దకు

ముంబై, మార్చి 10: రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం, టారిఫ్ అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతుండటంతోపాటు విదేశీ పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోతుండటంతో దేశీయ కరెన్సీ విలువ సోమవారం ఒకేరోజు 36 పైసలు పడిపోయింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వారం కనిష్ఠ స్థాయి 87.31కి జారుకున్నది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు పతనం చెందడంతో కరెన్సీ మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరాశపరిచిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 87.24 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 87.36 కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 36 పైసలు నష్టపోయి 87.31 వద్ద స్థిరపడింది. గత నెల 25న రూపాయి ఒకేరోజు 47 పైసలు నష్టపోయిన విషయం తెలిసిందే. దీనితర్వాత ఈరోజు అత్యధికంగా పడిపోయింది. డాలర్‌తో పాటు మిగతా ఆరు కరెన్సీలు కూడా పతనం చెందాయి. గ్లోబల్ మార్కెట్లో బ్యారెల్ బ్రెంటాయిల్ స్వల్పంగా పెరిగి 70.56 డాలర్లు పలుకగా, సెన్సెక్స్ 217.41 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు(ఎఫ్ఐఐ)లు రూ.485.41 కోట్ల పెట్టుబడులను వెనక్కితీసుకున్నారు.

### మళ్లీ నష్టాల్లోకి మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ప్రారంభంలో భారీగా లాభపడిన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఇండస్ట్రియల్స్, చమురు అండ్ గ్యాస్ రంగ షేర్లలో చివరి గంటలో భారీగా అమ్మకాలు చోటు చేసుకోవడం సూచీలు నష్టాల్లోకి జారుకోవడానికి ప్రధాన కారణం. వరుసగా ఎనిమిది సెషన్లుగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ సోమవారం 217.41 పాయింట్లు పతనం చెంది 74,115.17 వద్ద స్థిరపడింది. ప్రారంభంలో 74,741 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన సూచీ ఇంట్రాడేలో 74,022.24 పాయింట్లకు పడిపోయింది. మరో సూచీ నిఫ్టీ సైతం 92.20 పాయింట్లు కోల్పోయి 22,460.30 వద్ద స్థిరపడింది. దీంతో మదుపరులు రూ.4 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. బీఎస్ఈలో లిట్కస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,43,269.25 కోట్లు కరిగిపోయి రూ.3,93,85,818.73 కోట్లు(4.51 ట్రిలియన్ డాలర్లు)గా నమోదైంది.

# గోల్డ్ రష్‌కు కారణాలివే..

### ట్రంప్ సుంకాలతోనూ బంగారం ధరలు పైపైకి

ఈ ఏడాదీ మదుపరులకు హాట్ ఫేవరేట్ బంగారమే. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు.. తమకు వాటిల్లే నష్టాల నుంచి రక్షణగా పుత్తడినే ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే గడిచిన 12 నెలల్లో పసిడి ధర 40 శాతానికిపైగా ఎగబాకింది. అయితే ఇదొక్కటే గోల్డ్ రేట్లను పరుగులు పెట్టిస్తున్న కారణమా? అంటే కాదనే చెప్పాల్సి వస్తున్నది. ఈ గోల్డ్ రన్ వెనుక ఒక్క కారణమే ఉందంటే ఎంతమాత్రం సరికాదు మరి. అయితే ఇంకేంటి? బంగారం ధరలు రికార్డుల్లో పరుగులు పెట్టడానికి ప్రధాన కారణాలను విశ్లేషిస్తే..



### అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్

జూన్ 2022లో అమెరికా ద్రవ్యోల్బణం 9.1 శాతం గరిష్ఠాన్ని తాకింది. నిజానికి ఆ ఏడాది మార్చి నుంచే ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. ధరల అదుపునకు వడ్డీరేట్లను పెంచ డం మొదలుపెట్టింది. అయినప్పటికీ ఫలితం శూన్యం. దీంతో జూలై 2023దాకా రేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచుతూనే పోయింది. ఆ తర్వాత కూడా సెప్టెంబర్ 2024 వరకు వడ్డీరేట్లను తగ్గించకుండా గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచింది. భారత్‌లోనూ ఆర్బీఐ ఇదే రకమైన ద్రవ్య విధానాన్ని అవలంభించిన విషయం తెలిసిందే. అయితే ఇన్వెస్టర్లు డాలర్ కంటే గోల్డ్ సురక్షితమని భావించి పెద్ద ఎత్తున కొనడం మొదలు పెట్టారు. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఫిబ్రవరి 2024 నుంచి పసిడి ధరలు పెరగడం మొదలైంది. కానీ గతకొద్ది నెలలుగా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గిస్తూ వస్తున్నది. ఇప్పటికే 100 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. అయితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగానే ఉండటంతో చివరి ద్రవ్యసమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచింది. ఈ పరిణామం గ్లోబల్ మార్కెట్‌లో ధరలను అధిక స్థాయిల వద్దే ఉంచేలా చేస్తున్నది.

### సెంట్రల్ బ్యాంకులు

ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొని నిల్వ చేసుకుంటున్నాయి. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇవి చక్కగా ఉపయోగపడుతాయని రిజర్వ్ బ్యాంకులు గట్టిగా విశ్వసిస్తున్నాయి. ఈ క్రమంలోనే భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరిగినప్పుడు డిమాండ్ మరింత పెరుగుతున్నది. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పుడు, ఆ తర్వాత చైనా-తైవాన్ మధ్య సంఘర్షణలు తలెత్తినప్పుడు, ఇజ్రాయెల్-హమాస్ దాడులు జరిగినప్పుడు పసిడి కొనుగోళ్లను సెంట్రల్ బ్యాంకులు పెంచుతూపోయాయి. భారత్, చైనా ఈ విషయంలో ముందుంటున్నాయి.

### స్వదేశంలోకి తరలింపులు

సెంట్రల్ బ్యాంకులు కేవలం బంగారాన్ని కొనడమే కాదు.. ఇన్నాళ్లూ విదేశాల్లో దాచిపెట్టిన పసిడి నిల్వలను తమ దేశంలోకి తీసుకొచ్చుకుంటున్నాయి. భారత్, అమెరికాసహా పలు దేశాల రిజర్వ్ బ్యాంకులు, ఇన్వెస్టర్లు, ట్రేడర్లు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వాల్ట్‌ల్లో బంగారాన్ని దాచిపెడుతున్నాయి. అయితే గత ఏడాది నుంచి ఈ పుత్తడి నిల్వలను తమతమ దేశాల్లోకి అంతా తీసుకెళ్తున్నారు. తమ సొంత వాల్ట్‌ల్లో భద్రపర్చుకుంటున్నాయి. దీనికి అసలు కారణం తెలియకపోయినా.. ట్రంప్ టారిఫ్‌లు లేదా ఇతర సుంకాల నేపథ్యంలో ముప్పు పొంచి ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రష్యన్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ హోల్డింగ్స్‌ల్లో దాదాపు 300 బిలియన్ డాలర్లను అమెరికా, దాని మిత్ర దేశాలు బ్లాక్ చేశాయి. దీంతో మన సొమ్ము మన దగ్గరే ఉంటే ఉత్తమమన్న ఆలోచనకు అన్ని దేశాలూ వస్తున్నాయి. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత న్యూయార్క్ కొమెక్స్ ఎక్స్ఛేంజ్‌కు గోల్డ్ షిప్‌మెంట్స్ దాదాపు 75 శాతం పెరగడం గమనార్హం. బ్రిటన్ వాల్ట్‌ల్లో నుంచి బంగారాన్ని వెనక్కి తీసుకుంటుండటంతో భౌతిక బంగారానికి అక్కడ డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతున్నది. గ్లోబల్ మార్కెట్‌లో ధరల పెరుగుదలకూ ఇది కూడా కారణమే.

### మార్కెట్ డిమాండ్

బహిరంగ మార్కెట్ల నుంచి పుత్తడికి డిమాండ్ పెరుగుతుండటం కూడా ధరలను ఎగదోస్తున్నది. జ్యుయెల్లర్స్, ఇండస్ట్రీ, ఇన్వెస్టర్లు, సెంట్రల్ బ్యాంకులు, రిటైల్ కస్టమర్ల నుంచి బంగారానికి ఆదరణ పెరుగుతూపోతున్నది. గత ఏడాది రికార్డు స్థాయిలో 4,974 టన్నుల గోల్డ్ డిమాండ్ నమోదైంది. దీని విలువ మునుపెన్నడూ లేనివిధంగా 382 బిలియన్ డాలర్లను తాకింది.

### వాణిజ్య యుద్ధం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ప్రతీకార సుంకాలకు దిగుతుండటంతో ట్రేడ్‌వార్ భయాలు చుట్టుముడుతున్నాయి. మెక్సి కో, కెనడాలతోపాటు చైనా, భారత్ మరికొన్ని దేశాలపై పెద్ద ఎత్తున సుంకాలను పెంచుతామని హెచ్చరిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇప్పటికే కొన్ని దేశాలపై అమలు చేస్తుండగా, మరికొన్నింటిపై వచ్చే నెల నుంచి మొదలు కానున్నాయి. ఇది స్టాక్ మార్కెట్లను కూలదోస్తున్నది. ఫలితంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపునకు మళ్లిస్తున్నారు. ఇదొక్కసారిగా డిమాండ్‌ను పెంచుతున్నది. గత ఏడాది భారతీయ మార్కెట్‌లో తొలిసారి తులం 24 క్యారెట్ బంగారం గరిష్ఠంగా రూ.89,450 పలికిన సంగతి విదితమే. గ్లోబల్ మార్కెట్‌లోనూ ఔన్స్ 2,950 డాలర్ల దరిదాపుల్లోకి వెళ్లింది.

**ఏటా సగటున 3వేల టన్నుల బంగారాన్ని తవ్వి తీస్తున్నారు.**

**2022 నుంచి 2024 మధ్య 3,299 టన్నుల పుత్తడిని సెంట్రల్ బ్యాంకులు కొన్నాయి.**

**గత ఏడాది పోలాండ్ (89.54 టన్నులు) తర్వాత అత్యధికంగా పసిడి నిల్వల్ని పెంచుకున్నది భారత్ (72.60 టన్నులు).**

**నిరుడు సెప్టెంబర్ ఆఖరునాటికి ఆర్బీఐ వద్ద 854 టన్నుల బంగారం నిల్వలు.**

**2024 మే, అక్టోబర్ నెలల్లో బ్రిటన్‌లో దాచిన 200 టన్నుల బంగారాన్ని తిరిగి తెచ్చుకున్న ఆర్బీఐ.**

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com